

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

యువత గళం నుంచి ప్రజల గొంతుకగా యువగళం ఎదిగింది. యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరిన సందర్భంగా లోకేష్ బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన మంచి పనిని కొనసాగించాలి. జనవరి 27న మొదలైన ఈ యాత్ర ఇప్పటివరకు 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,710 కి.మీ. పూర్తి చేసుకుంది. మిగిలిన 200 రోజులు కూడా పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం**
**జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**2710 కి.మీ.**

31-8-2023
నడిచిన దూరం:
**20 కి.మీ.**

# 'భవిష్యత్‌కు గ్యారెంటీ' పథకాలను పూర్తిగా అర్థం చేసుకోండి

- నవ్యాంధ్రలో తిరిగి వెలుగులు నింపడానికే ఈ పథకాలు
- ప్రజలకు వివరించేందుకు నేటి నుంచి 45 రోజుల తెదేపా ప్రచారం
- కుటుంబాల వారీగా ఆర్థిక ప్రయోజనాల లెక్కింపు
- ఎన్నికల ముందు చేపట్టే ఈ ప్రక్రియ దేశంలోనే మొదటిసారి
- కలిసేందుకు వచ్చే తెదేపా నాయకులు, కార్యకర్తలకు పూర్తిగా సహకరించండి, ఆశీర్వదించండి
- రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం అధినేత చంద్రబాబు బహిరంగ లేఖ




తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రకటించిన 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ' పథకం అంశాలను, ఉద్దేశాలను ప్రజలకు వివరించడానికి నేటి నుంచి 45 రోజుల విస్తృత ప్రచార కార్యక్రమాన్ని పార్టీ చేపట్టనుంది. ఇందులో భాగంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబానికి లభించనున్న ఆర్థిక ప్రయోజనాలను లెక్కించి, ఆయా కుటుంబాలకు వివరించి, వాటి పటిష్టమైన అమలుకు తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడి తరుపున లిఖితపూర్వక హామీని కూడా అందచేస్తారు.

- మిగతా 2లో..

## అధికారంలోకి వచ్చాక
# ప్రతి తాండాకు సురక్షితమైన తాగునీరు



5

- ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గిరిజనుల అభివృద్ధికే ఖర్చుచేస్తాం
- దామాషా ప్రకారం నిధులిచ్చి ఐటీడీఏ, ట్రైకార్ లను బలోపేతం చేస్తాం
- ఎస్టీ బ్యాక్ ల్యాగ్ పోస్టుల భర్తీతోపాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- ఐటీడీఏ, ట్రైకార్ లను, ఎస్టీ కార్పొరేషన్లను బలోపేతం చేస్తాం
- జీఓ నెం.3ని పకడ్బందీగా అమలు చేసి ఉద్యోగాలు భర్తీచేస్తాం
- ప్రత్యేక రాయితీలు ఇచ్చి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు
- గిరిజనులతో ముఖాముఖి సమావేశంలో యువనేత నారా లోకేష్

# తెదేపా ఇసుక సత్యాగ్రహంతో నోరు విప్పిన పెద్దిరెడ్డి

## సమాధానాలు చెప్పలేక అడ్డంగా దొరికిపోయిన మంత్రి

- జేపీ వెంచర్స్ తవ్వకం కాంట్రాక్ట్ పొడిగిస్తే, జీవో ఏది?
- సబ్ కాంట్రాక్టర్ విషయంపై తడబాటు ఎందుకు?
- పర్యావరణ, యంత్రాల వాడుకకు అనుమతులున్నాయా?
- మంత్రి దాటవేతపై 8 ప్రశ్నలతో ధ్వజమెత్తిన ఆనంద్ బాబు

9



లోపలి పేజీల్లో..

'అమృత కాల' పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
2

ముంబైలో ఇండియా కూటమి భేటీ
9

బాబాయ్‌ని గొడ్డలితో నరికినవారు బయట.. జగన్‌కి చిన్న గాయం చేశాడని ఓ దళితుడు ఐదేళ్లుగా జైల్లోనా: వర్ల
11

రాష్ట్రవ్యాప్తంగా యువగళం సంఘీభావ యాత్రలు
13

# 'భవిష్యత్‌కు గ్యారెంటీ' పథకాలను పూర్తిగా అర్థం చేసుకోండి

తెలుగుదేశంపార్టీ ఇటీవల ప్రకటించిన 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ'పథకం అంశాలను, ఉద్దేశాలను ప్రజలకు వివరించడానికి నేటి నుంచి 45రోజుల విస్తృత ప్రచార కార్యక్రమాన్ని పార్టీ చేపట్టనుంది. ఇందులో భాగంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబానికి లభించనున్న ఆర్థిక ప్రయోజనాలను లెక్కించి, ఆయా కుటుంబాలకు వివరించి, వాటి పటిష్టమైన అమలుకు తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడి తరుపున లిఖితపూర్వక హామీనికూడా అందచేస్తారు.

ఈ సందర్భంగా చంద్రబాబు రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి రాసిన బహిరంగ లేఖ:

*"ప్రియమైన ప్రజలకు నమస్కారం!*

తెలుగుదేశం పార్టీ మొదటి నుండి బలమైన సంక్షేమ పునాదులపై ప్రగతి రథాలను నడిపించింది. పార్టీ చిహ్నమైన సైకిల్ రెండు చక్రాల్లో ఒకటి సంక్షేమానికి, మరొకటి అభివృద్ధికి ప్రతీకగా నిలిచాయి.

2014-19 మధ్య రెండంకెల వృద్ధితో ప్రతి రంగంలో దేశంలో అగ్రగామిగా ఉన్న నవ్యాంధ్రను నేటి పాలకులు నాలుగున్నరేళ్లలో సర్వనాశనం చేశారు. నాడు అద్భుతంగా పురోగమించిన రాష్ట్రం.. నేడు అధః పాతాళానికి పడిపోయింది. భస్మాసుర పాలనలో అన్నివర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవు. మహిళా సాధికారత, భద్రత అటకెక్కింది. పెట్టుబడుల మాటేలేదు. నిరుద్యోగం పెరిగిపోయింది. బడుగు బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ దోపిడీతో పేదలు మరింత పేదలు అయ్యారు. సహజ వనరులను, ప్రభుత్వ, ప్రజల ఆస్తులను దోచేస్తూ సైకో ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది. వైసీపీ మాఫియా రాజ్యంలో మీ భవిష్యత్తు...మరీ ముఖ్యంగా మీ పిల్లల భవిష్యత్తు నాశనం అయ్యింది. ఈపరిస్థితుల్లో మళ్లీ నవ్యాంధ్రలో మీ అందరి సహకారంతో వెలుగులు నింపడానికి టీడీపీ తలపెట్టిన "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో మీ భాగస్వామ్యం, సహకారం కోరుతూ ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను.

రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలకు పరిష్కారం చూపేందుకు.... మీ కష్టాలు, బాధలు, సమస్యలు దృష్టిలో పెట్టుకుని "భవిష్యత్తుకు గ్యారెంటీ" పేరుతో పథకాలను తెలుగుదేశంపార్టీ ప్రకటించింది. సెప్టెంబరు 1 నుంచి 45 రోజులపాటు "బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యకర్తలు, నేతలు ప్రతి ఇంటికి వస్తారు. "బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ" అనే పేరుతో ప్రజా సాధికార చైతన్య కార్యక్రమంలో పాల్గొంటారు. 45 రోజుల పాటు కొనసాగే ఈ ప్రచారకార్యక్రమంలో మీ ఆర్థిక పరిపుష్టి, రక్షణ, భవిష్యత్తు కోసం రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల ఉద్దేశ్యాలను, వాటి వలన కలిగే ప్రయోజనాలను మీకు వివరిస్తారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటి పూర్తిస్థాయి అమలుకు నా హామీని స్వయంగా మీ ఇంటికి వచ్చి అందిస్తారు. మీ సమస్యలపై వారితో చర్చించండి... వారిని ఆదరించండి... ఆశీర్వదించండి. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశంతో కలిసి అడుగులు వేయండి.




### భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు :

### 1. మహాశక్తి పథకం:

రాష్ట్ర నిర్మాణంలో మహిళలు కీలక పాత్రను పోషిస్తున్నారు. అయినా ఆర్థిక స్వయం పరిపుష్టి లేక వారి శక్తి యుక్తులు పూర్తిస్థాయిలో వినియోగ పడటం లేదు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడేటట్లు చేస్తూ... వారి బిడ్డలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి వీలుగా ఈ పథకాన్ని రూపొందించాము. ఇందులో భాగంగా నాలుగు పథకాలు అందిస్తున్నాం.

I) తల్లికి వందనం: ప్రతి బిడ్డను చదివించేందుకు ఒక్కొక్కరికి రూ 15,000 చొప్పున... ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ ఆర్థిక సహాయం అందిస్తాం.

II) ఆడబిడ్డ నిధి: 18 పైబడి 60 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1,500ల ఆర్థిక సహాయం అందజేస్తాం.

III) ఉచిత బస్సు ప్రయాణం: ఉద్యోగ, ఉపాధి, ఇతర అవసరాల నిమిత్తం ప్రయాణించేందుకు ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తాం.

IV) ఉచిత గ్యాస్ సిలిండర్లు: నిత్యావసర వస్తువుల ధరలతో సతమతం అవుతున్న గృహిణులకు భారీగాపెరిగిన వంట గ్యాస్ ధరలు మరింత భారం అయ్యాయి. వారికి ఆ భారం తగ్గించడానికి ప్రతిఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. అవసరం అయితే నాలుగో సిలిండర్ కూడా ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాం.

### 2. అన్నదాత:

రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. సబ్సిడీలు దూరమై... సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రేయింబవళ్లు శ్రమించి, విపత్తులు ఎదుర్కొంటూ అన్నం పెట్టే ప్రతి రైతన్నకు అండగా ఉండేందుకు సంవత్సరానికి రూ.20,000ల ఆర్థిక సహాయం చేస్తాం.

### 3. యువగళం :

పరిశ్రమలు రాక, ఉద్యోగాలు లేక నిర్వీర్యం అవుతున్న యువతను అదుకు నేందుకు యువగళం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000/- ఆర్థిక సహాయం చేస్తాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

### 4. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం:

జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తాం.

### 5. ఇంటింటికి రక్షిత తాగునీటి కుళాయి:

పలు అనారోగ్య సమస్యలకు కలుషిత తాగునీరే ప్రధానకారణం. ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీటి కుళాయి ఉచితంగా ఏర్పాటు చేస్తాం.

### 6.పూర్ టు రిచ్

### (పేదలను ధనికులుగా చేయడం):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంస్కరణలతో, పిపిపి వంటి విధానాలతో రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చాం. దార్శనికతతో తీసుకున్న నిర్ణయాలతో ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చాం. తదనంతరం రాజకీయ, విధానపరమైన ఒడిదుడుకుల వల్ల పేదల స్థితిగతుల్లో ఆశించిన మార్పు కొనసాగలేదు. ఈ పరిస్థితిని సమూలంగా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందు కోసం కుటుంబ స్థాయిలో సమగ్ర సర్వే చేసి ప్రతి ఒక్కరికి తగు విధంగా ఉద్యోగ, ఉపాధి, ఆదాయ అవకాశాల కల్పనకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి పీ-4(పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్నర్‌షిప్) విధానాన్ని రూపొందించాం. అధికారంలోకి వచ్చిన తరువాత దీన్ని పటిష్టంగా అమలు చేసి అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేసి అందరికీ తగు అవకాశాలు కల్పిస్తాం. తద్వారా పేదరికం లేని సమాజం వైపు రాష్ట్రాన్ని తీసుకువెళతాం.

### భరోసా నాది.... భవిష్యత్తు మీది :

"బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ఈ పథకాల కింద ప్రతి కుటుంబానికి ఎంత ఆర్థిక ప్రయోజనం కలుగుతుందో పార్టీ కార్యకర్తలు, నేతలు మీతో చర్చిస్తారు. ఆ వివరాలన్నింటినీ ఒక కార్డు పైన నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేయిస్తారు. ఆయా పథకాల అమలుకు సంబంధించి నా సంతకంతో కూడిన ఆ హామీ పత్రాన్ని మీకు ఇస్తారు. మీరిచ్చే సమాచారం ఆధారంగా... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఆయా పథకాల అమలుకు ప్రణాళికలను రూపొందించడంతో పాటు మీకు ఆ పథకాల ప్రయోజనాలు నేరుగా అందించగలుగుతాం.

కనుక రానున్న 45రోజుల్లో తెలుగుదేశం పార్టీ చేపట్టనున్న "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ"కార్యక్రమం మీ భవిష్యత్తుకు, రాష్ట్ర ప్రగతికి ఎంతో కీలకమైనది. మీ జీవితాలకు, రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేసే తొలి అడుగు ఈ కార్యక్రమం. వచ్చే 45 రోజుల్లో మూడు కోట్ల మందిని కలుసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రభుత్వ ఏర్పాటుకు ముందే కుటుంబాల వారీగా సంక్షేమ పథకాల కింద కలిగే ఆర్థిక ప్రయోజనాలను లబ్ధిదారులతో సంప్రదించి వాస్తవికంగా పరిగణనలోకి తీసుకునే ప్రయత్నం చేయడం దేశంలో ఇదే మొదటిసారి.

దసరా పర్వదినం నాడు సమగ్ర మేనిఫెస్టో ప్రకటించబోతున్నాను. మనందరి బాగుకోసం మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడం కోసం..ఇంకా ఏమేం చేయమంటారో కూడా మీ ఇంటికి వచ్చే మా పార్టీ ప్రతినిధులకు తెలియజేయండి. మీ అందరి సలహాలతో మేనిఫెస్టో రూపొందిస్తాను. అందరి భాగస్వామ్యం,మద్దతు, సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందాం. మీకోసం మీ ఇంటికి, మీ ప్రాంతాలకు వచ్చే తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు,బృందాలకు పూర్తిగా సహకరించాలని మరోసారి కోరుతున్నాను."

మీ
నారా చంద్రబాబు నాయుడు

---

## ఎన్‌ఆర్‌ఐ టీడీపీ సహకారంతో
## ఇద్దరు ఉపాధ్యాయులకు అమెరికాలో ఉద్యోగ అవకాశం

అమరావతి: ఎన్‌ఆర్‌ఐ టీడీపీ ఆధ్వర్యంలోని ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన ఇద్దరు ఉపాధ్యాయులకు అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఓక్లాండ్‌లో ఉద్యోగ అవకాశం లభించింది. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన హన్మంతరెడ్డి వెంకట భార్గవి, పాత్రపల్లి రాజకుమార్ (వైజాగ్)లకు టీచింగ్ డిపార్ట్మెంట్‌లో పని చేసే అవకాశం లభించింది. వీరివురు టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా ఉద్యోగ అవకాశం పొందడంతో పాటు అందుకు అవసరమైన శిక్షణను కూడా ఉచితంగా పొందారు. శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ మహ్మద్ అహ్మద్ గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో వీరువురికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ఉద్యోగాలు పొందిన వారు మరింతమందికి ప్రేరణ కలిగిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ టీడీపీ చీఫ్ డాక్టర్ వేమూరు రవికుమార్, ఎమ్మెల్సీ పీ అశోక్ బాబు, టీడీపీ ఎంపవర్మెంట్ సెంటర్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ పెండ్యాల యామిని, హెచ్ఆర్ విభాగం వీ హిమజ తదితరులు పాల్గొన్నారు.



## 'అమృత కాల' పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- సెప్టెంబర్‌లో 5 రోజుల సమావేశాలు
- ఉపయోగకర చర్చలు ఆశిస్తున్న కేంద్రం
- షెడ్యూల్ ప్రకటించిన మంత్రి ప్రహ్లాద్ జోషి
- రాజకీయ ఉత్కంఠ

న్యూఢిల్లీ: ఎవరూ ఊహించని విధంగా కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ లో 5 రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయని గురువారం ప్రకటించింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి ప్రహ్లాద్ జోషి ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ఉభయ సభలు సమావేశమౌతాయని ట్విట్టర్ (ఎ) ద్వారా వెల్లడించారు.

2047 ఆగస్టులో దేశ స్వాతంత్ర్య శత దినోత్సవం దిశగా నడుస్తున్న ప్రస్తుత 'అమృత కాలం'లో ఈ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయని..



ఉపయోగకరమైన చర్చలను ప్రభుత్వం ఆశిస్తున్నట్లు మంత్రి వ్యాఖ్యానించారు. ఊహించని ఈ పరిణామంపై వివిధ కోణాల నుంచి రాజకీయ చర్చ జరుగుతోంది.

కొంతకాలంగా లోక్ సభ ముందస్తు ఎన్నికల సాధ్యాసాధ్యాలపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ముందస్తు ఎన్నికలకు సంకేతమా అని కొందరు విశ్లేషిస్తున్నారు. రాజ్యాంగ అధికరణ 370 రద్దుతో జమ్ము-కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించటంపై సుప్రీం కోర్టులో విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ప్రధానంగా జమ్ము-కశ్మీర్ పూర్వ ప్రతిపత్తిని ఎప్పుడు పునరుద్ధరిస్తారని కోర్టు ప్రశ్నించగా.. ఆ దిశలో ఆలోచిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. దీనికి సంబంధించి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉందని కొందరు రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

చంద్రయాన్-3 ఘన విజయం, మొదటి సారిగా భారత్ అధ్యక్షతన జీ-20 దేశాల శిఖరాగ్ర సమావేశం ముగిసే కొద్దిరోజుల్లోనే ఈ ప్రత్యేక సమావేశాలు జరగటం.. వెలుగుతున్న దేశ ప్రాభవాన్ని వివరించటానికి కూడా అయివుండవచ్చని మరికొందరి భావన. ఏదేమైనా.. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ప్రకటన రాజకీయ ఉత్కంఠతను రేకెత్తించింది.

# యువగళం పాదయాత్రలో అంబరాన్నంటిన సంబరాలు



- 200వ రోజున 2700 కి.మీ.లకు చేరిన యువగళం
- యువనేతకు సంఘీభావంగా భువనేశ్వరి పాదయాత్ర
- యాత్రలో పాల్గొన్న నారా, నందమూరి కుటుంబసభ్యులు

పోలవరం: రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 200వరోజు మైలురాయికి చేరుకోవడంతో యువగళం పాదయాత్రలో సంబరాలు అంబరాన్నంటాయి. జంగారెడ్డిగూడెం దండమూడి కళ్యాణ మండపం వద్ద నుంచి గురువారం ప్రారంభమైన యువనేత నారా లోకేష్ పాదయాత్ర 200వరోజుకు చేరుకున్నసందర్భంగా తల్లి భువనేశ్వరి, నారా, నందమూరి కుటుంబసభ్యులు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. చారిత్రాత్మక ఘట్టానికి చేరుకున్న సందర్భంగా యువగళం పాదయాత్రలో పండుగ వాతావరణం నెలకొంది. యువనేతను అభినందించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున నాయకులు, అభిమానులు ప్రజలు తరలివచ్చి పాదయాత్రలో పాల్గొన్నారు. తొలుత జంగారెడ్డిగూడెం శివార్లలో యాపిల్ దండతో యువనేతను సత్కరించి అభినందనలతో ముంచెత్తారు. యువగళం క్యాప్‌లు ధరించి నారా, నందమూరి కుటుంబసభ్యులు యాత్రలో పాల్గొన్నారు. దారిపొడవునా యువనేత లోకేష్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత నేతృత్వంలో పెద్దఎత్తున తెలుగుమహిళలు శిబిరంలో యువనేతను కలిసి రాఖీలు కట్టారు. అనంతరం యువనేతకు సంఘీభావంగా తెలుగుమహిళలు పెద్దఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు. 200 రోజుల పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా కొయ్యలగూడెం లో గిరిజనులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సాదకబాధకాలు తెలుసుకున్నారు. జంగారెడ్డిగూడెం శివారు దండమూడి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పోలవరం నియోజకవర్గం నరసన్నపాలెం, సీతంపేట, బయ్యనగూడెం, కొయ్యలగూడెం, గవరవరం, పొంగుటూరు శివారు విడిది కేంద్రానికి చేరుకుంది. 200వరోజు యువనేత లోకేష్ 20 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం 2710 కి.మీ.ల పూర్తయింది. శుక్రవారం పాదయాత్ర గోపాలపురం నియోజకవర్గంలో ప్రవేశించనుంది.

**తప్పుడు కేసులు ఎత్తేస్తానని హామీ...పైలాన్ ఆవిష్కరణ!**

రాష్ట్రంలో సైకోపాలనపై సమరభేరి మోగిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా నేను ప్రారంభించిన యువగళం పాదయాత్ర పోలవరం నియోజకవర్గం సీతంపేట వద్ద 200వ రోజున 2700 కి.మీ.ల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా వైసీపీ సర్కారు వివిధ వర్గాల ప్రజలపై బనాయించిన తప్పుడు కేసులను అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా ఎత్తేస్తానని హామీ ఇచ్చిన లోకేష్ పైలాన్‌ను ఆవిష్కరించాను. దీనివల్ల జగనాసురుడి పాలనలో బాధితులైన ప్రజలకు విముక్తి లభిస్తుందని చెప్పారు.






యువనేత లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్

## గజదొంగ పాలనలో ఇసుక మాఫియాకు రెడ్ కార్పెట్



జగనాసురుడి ఇసుక దాహానికి అడ్డూఅదుపు లేకుండా పోయింది. ప్రజలు సొమ్ము అడ్డంగా మేసేసి 16నెలలు చిప్పకూడు తిన్న గజదొంగకు ప్రజలు తాళాలు ఇవ్వడంతో అందినకాడికి దోచుకునే పనిలోఉన్నాడు. ఇది జంగారెడ్డిగూడెం శివార్లలో తరలివెళ్తున్న ఇసుక టిప్పర్. రాష్ట్రంలో అడ్డగోలు ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేసినా రాజారెడ్డి రాజ్యాంగంలో పట్టించుకునే నాథుడే కొరవయ్యాడు. ప్రకృతిసంపదను కాపాడాల్సిన పోలీసులు ఇసుక దొంగలకు రక్షణగా నిలుస్తూ ప్రశ్నించే గళాలపై ఎదురుకేసులు పెట్టి వేధిస్తున్నా రు. దుర్మార్గులు, దొంగలు రాజ్యమేలతా రని కాలజ్ఞాని బ్రహ్మంగారు చెప్పింది నిజమవుతోంది.

## యువగళం.. జనబలం.. నవ్యాంధ్ర స్వరం

ప్రజల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం, యువత కోసం, జనం భవిత కోసం యువగళమై నేను ముందడుగు వేశాను. ప్రజలే నన్ను ముందుండి నడిపిస్తున్నారు. యువగళం పాదయాత్రలో పడుతున్న నా అడుగులు.. అరాచక వైకాపా సర్కారు గుండెల్లో పిడుగులు.. నా పాదయాత్ర..జనచైతన్య యాత్రగా మారింది. యువగళం... ప్రజాగళమై నినదిస్తోంది. నాలుగేళ్ల సైకో జగన్ పాలన జనం పాలిట ఎంత నరకంగా ఉందో ప్రత్యక్షంగా చూశాను.సకలవర్గాలూ వైకాపా కాలకేయుల బాధితులే! 200 రోజులు, 2700 కి.మీ. పాదయాత్ర నాకు జగమంత కుటుంబాన్ని ఇచ్చింది.ఏ ఊరు వెళితే, ఆ ఊరువాడిగా ఆదరించారు. ఏ వాడలో ఉంటే, ఆ వాడ మనిషిని చేసుకున్నారు. పల్లెలు ఆప్యాయంగా పలకరించాయి. పట్టణాలు అభిమానంతో స్వాగతించాయి. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా యువగళం జనబలమైంది. అందరి సమస్యలూ దగ్గరుండి చూశాను.అభివృద్ధికి దూరమై, అరాచకంతో ధ్వంసమైన రాష్ట్ర దుస్థితి నాలో కసి రగిల్చింది. యువగళంతో జనగళం కలిసింది.. కోట్లాది గొంతుకలు ఒక్కటై సైకో పోవాలి-సైకిల్ రావాలి అని నినదిస్తున్నాయి. లక్షలాది మంది ఫోటోలు దిగారు, వేలాది మంది తమ సమస్యలు తెలియజేశారు, జనసంద్రంలో కొందరిని కలవలేకపోయాను. కొందరి వినతులు అందుకోలేకపోయి ఉండొచ్చు. పెద్ద మనసుతో మన్నించండి. వేలాది వినతులు వచ్చాయి. అన్నింటికీ పరిష్కారం చూపించే చంద్రన్న ప్రభుత్వం వస్తుంది.వైకాపా రాక్షస మూకలు అడ్డంకులు కల్పించినా, వాతావరణం పరిస్థితులు అనుకూలించకపోయినా.. నిద్రాహారాలు మాని యువగళం గమ్యం వైపు నా వెంట నడుస్తున్న మీ అందరి త్యాగం వృధా పోదు. నా యువగళం పాదయాత్ర నిర్విరామంగా, నిరాఘాటంగా కొనసాగడానికి కృషి చేస్తోన్న ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, యువగళం కమిటీలు, వలంటీర్లు, వైద్యసిబ్బంది, మీడియాకి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

## అధికారంలోకి వచ్చాక

# ప్రతి తాండాకు సురక్షితమైన తాగునీరు




పోలవరం: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి మూడేళ్లో ప్రతి గిరిజనతాండాకు సురక్షితమైన తాగునీరు అందించడంతోపాటు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 200వరోజుకు చేరుకున్న సందర్భంగా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెంలో యువనేత లోకేష్ గిరిజనులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమానికి గిరిజన నేత వెంకటప్ప సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ...

దేశచరిత్రలో తొలుత ఐటీడీఏలను తెచ్చి గిరిజనులు, గిరిజన తాండాల అభివద్ధికి కృషిచేసింది ఎన్టీఆర్. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ఎస్టీ సబ్ ప్లాన్ ను పకడ్బందీగా అమలుచేశారు. నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు 500 జనాభాకు మించిన గ్రామాలను పంచాయితీలుగా ఏర్పాటుచేశాం. గిరిజన గ్రామాలకు ప్రత్యేక ప్రణాళికను అమలుచేసి ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తాం. ప్రత్యేక టెక్నాలజీ ద్వారా రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటుచేస్తాం. ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులతోపాటు డిఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీచేస్తాం. గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక రాయితీలు ఇచ్చి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటుచేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం. దామాషా ప్రకారం నిధులిచ్చి ఐటీడీఏ, ట్రైకార్, ఎస్టీ కార్పొరేషన్లను బలోపేతం చేస్తాం. జీఓ నెం.3 పకడ్బందీగా అమలుచేసి గిరిజన ప్రాంతాల్లో స్థానికులకే ఉద్యోగాలు లభించేలా కృషిచేస్తాం.

### సమావేశంలో గిరిజనులు అడిగిన ప్రశ్నలు - యువనేత సమాధానాలు

1. **వెంకటప్ప: మాలాంటి వెనుకబడిన వర్గాల పట్ల మీకు ఉన్న ప్రత్యేక శ్రద్ధ ఏంటి?**

లోకేష్: నా పాదయాత్ర 100రోజులు పూర్తిచేసుకున్న రోజున శ్రీశైలం నియోజకవర్గంలో చెంచులతో ముఖాముఖి నిర్వహించి వాళ్ల సమస్యలు తెలుసుకున్నాను. 200రోజులు నేడు పూర్తిచేసుకున్న రోజున పోలవరం నియోజక వర్గంలో గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. గిరిజనులను ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు తీసుకొచ్చిన ఘనత టీడీపీది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐటీడీఏలను తెచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాక ఎస్టీ సబ్ ప్లాన్ ను అమలు చేయడం ప్రారంభించారు. నేను పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు 500జనాభా కంటే ఎక్కువగా ఉన్న తండాలను పంచాయతీలుగా చేశాను. తండాల్లో ఆధునిక పథకాలను ప్రారంభించాను. సెల్ ఫోన్ సౌకర్యం ఉండాలనే ఉద్దేశంతో సెల్ ఫోన్ కనెక్టివిటీ ఇచ్చాను. ఫైబర్ గ్రిడ్ ను చేపట్టి గిరిజన ప్రాంతాలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించాం. దురదృష్టం కొద్దీ ప్రభుత్వం మారింది. అనేక తండాల్లో నేటికీ సదుపాయాలు, మంచినీటి సదుపాయం లేదు. మేం అధికారంలోకి వచ్చిన 3ఏళ్లలో తండాలకు సురక్షిత మంచినీటిని అందిస్తాం. పక్కా గృహాలు కట్టించే బాధ్యతను మేం తీసుకుంటాం. అవసరమైన మౌలిక సదుపాయాలు, రోడ్డు కనెక్టివిటీని ఏర్పాటు చేస్తాం. గతంలో బీటీరోడ్డు వేయాలంటే చాలా కష్టంగా ఉండేది. నేను పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రత్యేక కార్యక్రమం ద్వారా రోడ్లు వేసి మేం ఏంటో నిరూపించాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక గిరిజనులను రోడ్డు మీద వదిలేసింది. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించింది. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఎస్టీలపై దాడులు, భూములు కబ్జాలు జరుగుతున్నాయి. చంద్రబాబు సీఎం గా ఉన్న కాలంలో గిరిజన ప్రాంతాల్లో కాఫీ పండిస్తే..వైసీపీ ప్రభుత్వం వచ్చాక గంజాయి పండిస్తున్నారు. గంజాయి వల్ల రాష్ట్రం సర్వనాశనం అవుతోంది.

2. **హేమలత: గిరిజన మహిళ రాష్ట్రపతి అయ్యారు. 6.5శాతం జనాభా ఉన్న మాకు సౌకర్యాలు అందడం లేదు. మీరు అధికారంలోకి వస్తే మాకు ఏం చేస్తారు?**

లోకేష్: మేం అధికారంలో ఉండగా గుమ్మడి సంధ్యారాణిని మంత్రిని చేశాం. నేడు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమించాం. గిరిజనులకు ఇంకా రాజకీయ అవకాశాలు ఇవ్వాల్సి ఉంది. గిరిజన తండాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. అరకు కాఫీ పంటను మరింత అభివృద్ధి చేసి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటాం. వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పోస్టులు నియామకం చేపట్టలేదు. మేం అధికారంలోకి వచ్చాక ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం.

3. **5వ షెడ్యూల్ ఏరియాలో జీఓ. నంబర్ 3ని చంద్రబాబు రాజ్యాంగ బద్ధంగా తెచ్చారు. నేడు అమలు చేయడం లేదు. మీరు అధికారంలోకి వస్తే జీఓ. నంబర్ 3ను అమలు చేస్తారా? ఐటీడీఏకు పూర్వవైభవం తెస్తారా?**

లోకేష్: గిరిజన ప్రాంతాల్లో నూటికి నూరుశాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని చంద్రబాబు జీఓ 3ను తెచ్చారు. దీన్ని కొంత మంది కోర్టులో చాలెంజ్ చేస్తే వైసీపీ ప్రభుత్వం కనీసం దీనిపై కోర్టులో వాదనలు వినిపించేందుకు కూడా చొరవ తీసుకోలేదు. ఐటీడీఏ నిధులు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారు. మేం అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం నిధులు ఇస్తాం. ఎస్టీ కార్పొరేషన్ ను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. మేం అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్ ను బలోపేతం చేస్తాం, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

4. **చాటి మల్లేష్: రాష్ట్ర విభజన తర్వాత 3సంవత్సరాల పాటు లోకల్, నాన్ లోకల్ అనే పేరుతో మేం ఉద్యోగాలు కోల్పోయాం. నేను కూడా అందులో బాధితుడినే. వైసీపీ పాలనలో డీఎస్సీ లేదు. స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు లేవు. మీరు అధికారంలోకి వస్తే వీటిని గతంలో ఇచ్చిన విధంగా ఇస్తారా?**

లోకేష్: మేం అధికారంలో ఉండగా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేశాం. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత 5ఏళ్లలో ఉద్యోగాలను క్రమ పద్ధతిలో భర్తీ చేస్తాం. 5ఏళ్లలో ప్రభుత్వ ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల ద్వారా 20లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని మేం టార్గెట్ పెట్టుకున్నాం. నేను పాదయాత్ర చేస్తూ అన్ని వర్గాల సమస్యలు తెలుసుకుంటున్నాను. పరిశ్రమలు నెలకొల్పితే అనేక ఉద్యోగాలు వస్తాయి. మేం ఈ బాధ్యత తీసుకుంటాం. యువతకు ఉద్యోగాలు రావడం ఆలస్యమైతే యువతకు ప్రతినెల రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇచ్చి అండగా నిలబడతాం.

- (మిగతా వివరాలు 6లో)





# అధికారంలోకి వచ్చాక
# ప్రతి తాండాకు సురక్షితమైన తాగునీరు



5. **బొడియం శ్రీనివాసరావు:** టీఎస్పీ నిధులను గిరిజనుల కోసమే ఖర్చు చేయాలి. షెడ్యూల్ ప్రాంతం నియామక చట్టం చేయాలి. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను పాఠ్యాంశాలుగా తీసుకురావాలి. ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ భవనాన్ని నిర్మించాలి. పోలవరం నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలి. బోయ వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చే అంశంపై పునరాలోచించాలి. పీసా గ్రామ సభలను బలోపేతం చేయాలి. బోగస్ ఎస్టీలను అరికట్టాలి. దీనికోసం ఐటీడీఏలకు ఐఏఎస్ అధికారులను పీఓలుగా నియమించాలి. మీరు అధికారంలోకి వచ్చాక ఇవన్నీ చేస్తారా?

**లోకేష్:** నేను జగన్మోహన్ రెడ్డిలా ఊరికో మాట చెప్పే రకం కాదు. మేం చేయగలిగేవే చెబుతాం. చేయలేని వాటిపై హామీలు ఇవ్వం. పోలవరం నిర్వాసితులపై గతంలో మేం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్టీలకే ఖర్చుపెట్టాలి. సంక్షేమ కార్యక్రమాలకు నిధులను మళ్లించకుండా మేం చర్యలు తీసుకుంటాం. జీఓ నంబర్ 3ను పకడ్బందీగా అమలు చేస్తాం. కేజీ టు పీజీ వరకు పాఠ్యాంశాలను మారుస్తాం. వివాదాస్పద భూముల కొనుగోలు అంశాన్ని పరిశీలించి నిందితులపై చర్యలు తీసుకుంటాం. నిర్వాసితు లకు రావాల్సిన డబ్బులను అధికారపార్టీకి చెందిన వాళ్లు తమ బంధువులకు ఇప్పిస్తున్నారు. దీనిపై సిట్ వేసి నిందితులను శిక్షిస్తాం. వాళ్లు దోచుకున్న దాన్ని కక్కిస్తాం. బోగస్ గిరిజన సర్టిఫికెట్లను అరికట్టేందుకు డీఎల్ఎస్‌ఏ ను బలోపేతం చేస్తాం. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక కార్యక్రమాలు చేశాం. మరిన్ని చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. తండాలను మరింత అభివృద్ధి చేస్తాం. గిరిజన ప్రాంతాలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తెస్తాం. దీనికి ప్రత్యేక జీఓను తెస్తాం. పెట్టుబడులు తెచ్చి, కంపెనీలు తెచ్చి గిరిజనులకు ఉపాధి కల్పిస్తాం. బోయలను ఎస్టీల్లో చేర్చే అంశంపై గిరిజనులు, బోయలతో ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేసి గిరిజనులకు అన్యాయం జరగకుండా చూస్తాం. చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డి గూడెం పట్టణంలో రోడ్డు ఎక్కడుందో వెతుక్కోవాల్సిన పరిస్థితి. ఇలాంటి ముఖ్యమంత్రి తండాలను, గిరిజన గూడెంలను అభివృద్ధి చేస్తాడా? గిరిజనులకు అండగా నిలబడిన ఘనత టీడీపీది. అధికారంలోకి వచ్చాక మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం.

6. **వెంకటప్ప:** మీరు పాదయాత్రలో గిరిజనులను అనేక మందిని మీరు కలిశారు. మా విధానాలు, పద్ధతుల గురించి మీరు ఏమైనా తెలుసుకున్నారా?

**లోకేష్:** గిరిజనులు ఏదైనా కావాలి అనుకుంటే దాన్ని సాధించే వరకు వదిలిపెట్టరు. అవసరం అనుకుంటే ఎంతకైనా మీరు తెగిస్తారు. మీరు నాపై చూపుతున్న ప్రేమ, శ్రద్ధకు నేను కృతజ్ఞుడను. మీలో ఉన్న పట్టుదలకు నేను ఆశ్చర్యపడ్డాను.

7. **దుర్గాభవాని:** గత ప్రభుత్వంలో డీఎస్సీ భర్తీ, ఎస్టీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశారు. నేడు ఇవేమీ చేపట్టడం లేదు. మీరు అధికారంలోకి వస్తే వీటి భర్తీ చేపడతారా?

**లోకేష్:** 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి యేడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం. ఓ పద్ధతి ప్రకారం పెండింగ్ పోస్టులన్నీ భర్తీ చేస్తాం. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో మెగా డీఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తానని చెప్పాడు. ఒక్క అవకాశం అని అడిగితే 16నెలలు జైల్లో ఉన్న వ్యక్తిని ముఖ్యమంత్రిని చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక అసలు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ లేవు, ఉపాధ్యాయులు అధికంగా ఉన్నారని చెబుతున్నాడు. మేం అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుడు విధానాలను సరిచేయాల్సి ఉంది. అవసరమైన మేరకు ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తాం. గతంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేశాం. దీనికి ఇప్పటికీ కట్టుబడే ఉన్నాం. మేం డీఎస్సీ నిర్వహిస్తే ఒక్కరు కూడా కోర్టుకు వెళ్లి భర్తీని అడ్డుకోలేదు. జగన్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి భర్తీ విషయంపై కోర్టులో కేసులు నడుస్తున్నాయి. అ విధంగా జగన్ పాలనలో అవినీతి నెలకొని ఉంది. జగన్ నిరంకుశ నిర్ణయాలతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.



8. **పోశిరెడ్డి:** ఆదివాసీలు అటవీ భూములపై ఆధారపడ్డారు. 2006 అటవీ హక్కుల చట్టంలోని 15వ షెడ్యూల్ ను వైసీపీ ప్రభుత్వం అమలు చేయడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక ఈ చట్టాన్ని అమలు చేస్తారా?

**లోకేష్:** అటవీ హక్కుల చట్టాన్ని అధ్యయనం చేస్తాం. గిరిజనులకు ఉపయోగపడే అంశాలు ఏమైతే ఉన్నాయో వాటిని తూచా తప్పకుండా అమలు చేస్తాం. అటవీ ప్రాంతంలో గిరిజనులను తిరగనిచ్చే పరిస్థితులు కూడా వైసీపీ పాలనలో లేవు. మేం అధికారంలోకి వచ్చాక గిరిజన చట్టాలను అమలు చేస్తాం.

9. **గంగరాజు, కిచ్చగూడెం:** మా ప్రాంతంలో చదువుకున్న వాళ్లకు ప్రభుత్వం నుండి సహకారం లభించడం లేదు. ఐటీడీఏ ద్వారా మాకు ఏ ఉపయోగం లేదు. ఐటీడీఏ పరిధిలోకి కొన్ని గిరిజన ప్రాంతాలను చేర్చాలి. మీరు అధికారంలోకి వస్తే ఐటీడీఏలోకి మా గ్రామాలను చేరుస్తారా?

**లోకేష్:** అర్హత ఉండి ఐటీడీఏ పరిధిలో లేని గ్రామాలను అధ్యయనం చేస్తాం. అర్హత ఉన్న ప్రతి ప్రాంతాన్ని ఐటీడీఏ పరిధిలోకి చేరుస్తాం.

10. **సునీత:** మా కొంగుగూడెం ప్రాంతంలో రోడ్లు లేవు. లైట్లు లేవు. టీడీపీ పాలనలో మా కాలనీలకు రూ.2.80లక్షలు ఇల్లు కట్టుకునేందుకు ఇస్తే, వైసీపీ ప్రభుత్వం రూ.1.80లక్షలు ఇస్తున్నారు. మా పిల్లలు చదువుకుంటే ఉద్యోగాలు లేవు.

**లోకేష్:** తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రండి. మేం అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో మీ ప్రాంతానికి రోడ్లు వేస్తాం. చంద్రబాబు పాలనలో ఇసుకను ఉచితంగా ఇచ్చాం. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ట్రాక్టర్ ఇసుకను రూ.5,500లకు పెంచాడు. పేదవాళ్లు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి తెచ్చారు. రాష్ట్ర బడ్జెట్ నుండి పేదలు ఇల్లు కట్టుకునేందుకు డబ్బులు ఇవ్వడం లేదు. మేం 30లక్షల ఇళ్లు కడితే జగన్ నాలుగేళ్లలో కేవలం 9వేల ఇళ్లే కట్టాడు. వీటికి కూడా కేంద్రం ఇచ్చిన నిధులను మాత్రమే ఇచ్చాడు. ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల ద్వారా గిరిజనుల్లోని నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు ఇప్పిస్తాం. మహిళల సంక్షేమం కోసం చంద్రబాబు మహాశక్తి పథకాలను తీసుకురాబోతున్నారు.















## గిట్టుబాటు ధర రావడం లేదు: నరసన్నపాలెం రైతులు



పోలవరం నియోజకవర్గం నరసన్నపాలెం రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మొక్కజొన్న పండించిన రైతులకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదు.సక్రమంగా కరెంటు సరఫరా చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయకపోవడంతో వరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.మార్చిలో గాలివాన వల్ల పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు.పంటల బీమా విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నాం.మీరు అధికారంలోకి వచ్చాక మా కష్టాలు తీర్చండి.

### అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

జగన్మోహన్ రెడ్డి దిక్కుమాలిన పాలనలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది.రూ.3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధితో రైతులను ఆదుకుంటానన్న ముఖ్యమంత్రి పత్తాలేకుండా పోయారు.ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించలేక ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీ పెడుతుందని చెప్పి రైతులను నట్టేటముంచాడు.వ్యవసాయంపై అవగాహన లేని జగన్ పాలన కారణంగా ఏపీ రైతుల్లో అప్పుల్లో దేశం మొత్తమ్మీద ప్రథమస్థానంలో నిలిచారు.అప్పుల కోసం మోటార్లకు మీటర్లు పెట్టి అన్నదాతల మెడకు ఉరితాడు బిగించాలని చూస్తున్నాడు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తుంది.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి: పొంగుటూరు గ్రామస్తులు





పోలవరం నియోజకవర్గం పొంగుటూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా ప్రాంతంలో 70శాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు.50 సంవత్సరాలు నిండిన రైతులకు ప్రతినెల రూ.5వేలు పెన్షన్లు ఇచ్చేలా చూడాలి.మా గ్రామంలో డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నాం.మీరు అధికారంలోకి వచ్చాక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి.

### డ్రైనేజీ, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయరంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది.దేశం మొత్తమ్మీద ఏపి రైతుల ఆత్మహత్యల్లో 3వస్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వస్థానంలో ఉంది.టిడిపి అధికారంలోకి వచ్చాక రైతులకు గత ప్రభుత్వంలో అందజేసిన సబ్సిడీలన్నీ పునరుద్ధరించి ఆదుకుంటాం.అన్నదాత పథకం కింద ఏటా రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తాం.పొంగుటూరు గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## కొత్తబండి ఇప్పించి సాయం చేయండి: చిరువ్యాపారి

పోలవరం నియోజకవర్గం సీతంపేట వద్ద తోపుడుబండిపై బొప్పాయి కాయలు అమ్ముతున్న చిరువ్యాపారితో యువనేత ముచ్చటించారు.ఈ సందర్భంగా చిరువ్యాపారి గోరెపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రైతులవద్ద కాయలు కొనుగోలుచేసి విక్రయిస్తుంటాను, రోజంతా కష్టపడితే రూ.400 వస్తాయి.పెరిగిన కరెంటుబిల్లు, నిత్యవసర వస్తువుల ధరలు భారంగా మారాయి.కుటుంబం అంతా కష్టపడినా రెండుపూటలా భోజనం చేసే పరిస్థితులు లేవు.తోపుడుబండి పాతదై పాడైపోయింది, కొత్తబండి ఇప్పించి సాయం చేయండి.

### వారంలోగా సమకూరుస్తా

జగన్మోహన్ రెడ్డిపాలనలో సామాన్యప్రజలు బతికే పరిస్థితులు కన్పించడంలేదు.కరెంటుబిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటిపన్నులు బాదుడే బాదుడు అన్నచందంగా పెంచేశాడు.టీడీపీ అధికారంలోకి రాగానే ధరలను తగ్గించి ప్రజలకు వెసలుబాటు కల్పిస్తుంది.భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల అమలు ద్వారా పేదప్రజలకు అండగా నిలుస్తాం. వారంలోగా చిరువ్యాపారి వెంకటేశ్వరరావుకు కొత్త తోపుడు బండి సమకూరుస్తానని హామీ ఇచ్చారు.

## పెరిగిన ఇసుక ధరతో ఇబ్బందులు: బయ్యనగూడెం గ్రామస్తులు

పోలవరం నియోజకవర్గం బయ్యనగూడెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.టీడీపీ పాలనలో ఇసుక అతి తక్కువ ధరకు ఇంటికి వచ్చేది.వైసీపీ అధికారంలోకి వచ్చాక లారీ ఇసుక రూ.25వేలు పెట్టి కొనాల్సివస్తోంది. ఇసుక ధర అధికం కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.టీడీపీ పాలనలో ట్రాక్టర్ మట్టి రూ.200ఉంటే, నేడు వెయ్యి రూపాయలు పెట్టి కొనాల్సివస్తోంది.టీడీపీ పాలనలో రైతులకు 9గంటలు కరెంటు ఇస్తే...జగన్ పాలనలో 6గంటలే ఇస్తున్నారు.10గ్రామాలను కలిపే సరిపల్లి రోడ్డు, కేతవరం రోడ్డు అధ్వాన్నంగా ఉన్నాయి.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

### ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

రాష్ట్రంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి నేతృత్వంలోనే ఇసుకమాఫియా పేట్రేగిపోతోంది.జగన్, అయన సామంతరాజులు ఇప్పటివరకు రూ.40వేల కోట్లరూపాయల ఇసుకను దోచేశారు.టిడిపి అధికారంలోకి రాగానే మెరుగైన ఇసుకపాలసీ ద్వారా ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.ఇసుక, మట్టిమాఫియాలపై ఉక్కుపాదం మోపుతాం. గ్రామీణ, పట్టణప్రాంతాలనే తేడా లేకుండా నిరంతరాయంగా విద్యుత్ అందజేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా పాడైపోయిన రోడ్లన్నింటినీ పునర్నిర్మిస్తాం.

## 500మందికి ఇళ్లస్థలాలు లేవు: గౌరవరం గ్రామస్తులు

పోలవరం నియోజకవర్గం గౌరవరం పంచాయితీ చొప్పరామన్నగూడెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో 500 మందికి ఇళ్లస్థలాలు లేవు. ఈ ప్రభుత్వంలో దరఖాస్తు చేసినప్పటికీ మాకు ఎవరికీ ఇళ్లస్థలాలు కేటాయించలేదు. ఇళ్లస్థలాలకు ఇవ్వకపోగా ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా ఉన్నవారిని ఖాళీచేయాలని నోటీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు.కొంతమందికి చేపలచెరువుల్లో, కాలువ భూముల్లో శ్మశానాల్లో ఇళ్లస్థలాలు ఇచ్చారు.గౌరవరం పంచాయితీలో మొక్కజొన్న రైతులు ఎక్కువగా ఉన్నారు, మొక్కజొన్న, వరిరైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.మా పంచాయితీలోని మహిళాసంఘాల వారు సమావేశాలు నిర్వహించుకునేందుకు భవనం నిర్మించాలి. మా గ్రామంలో ఎస్సీ, బిసిలు ఎక్కువగా ఉన్నందున కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలి.శ్మశాన వాటికల్లో షెడ్లు, బోరు ఏర్పాటుచేయాలి.

### పేదలందరికీ యుద్ధప్రాతిపదికన పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్కీముల పేరుతో స్కామ్ లకు పాల్పడుతోంది.పేదలకు ఇచ్చే సెంటుపట్టాల పేరుతో రూ.7వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గవరవరంలో రోడ్డుపక్కన నివాసముంటున్న పేదలందరికీ యుద్ధప్రాతిపదికన పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం.గ్రామంలో ఎస్సీ, బీసీలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తాం.శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.





## డ్రైనేజి లేకపోవటంతో దోమలబెడద: కొయ్యలగూడెం గ్రామస్తులు

పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొయ్యలగూడెంలో డ్రైనేజ లేక దోమల బెడద తీవ్రంగా ఉంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజ నిర్మాణం చేపట్టాలి.ప్రస్తుత ప్రభుత్వం కొయ్యలగూడెం పిహెచ్ సి స్థాయి తగ్గించింది, నేషనల్ హై వేపై ఏ ప్రమాదం జరిగినా ఇక్కడే ప్రథమ చికిత్స తీసుకోవాల్సి ఉంది. కొయ్యలగూడెంలో జూనియర్, డిగ్రీ కాలేజ ఏర్పాటుచేస్తానని ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించి, ఇంతవరకు దానికి సంబంధించి ఎటువంటి చర్యలుతీసుకోలేదు. కొయ్యలగూడెంలో ఆరెకరాల్లో ఉన్న పురాతనమైన పోలీస్ స్టేషన్ గ్రౌండ్ కు మూడువైపులా రహదారులు ఉన్నాయి. హైవే విస్తరణలో గ్రౌండ్‌లో చిరువ్యాపారుల దుకాణాలను తొలగించారు. పోలీస్ గ్రౌండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి కొయ్యలగూడెం అభివృద్ధికి సహకరించాలి.

### పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగించాల్సిన ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.5,355 కోట్లను జగన్ ప్రభుత్వం దారిమళ్లించింది.టీడీపీ అధికారంలోకి రాగానే గిరిజన గ్రామాల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.కొయ్యలగూడెం పిహెచ్ సిని అప్ గ్రేడ్ చేసి పూర్తిస్థాయి వైద్యసేవలు అందిస్తాం.కొయ్యలగూడెంలో విద్యార్థుల సంఖ్యను పరిశీలించిన జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటుచేస్తాం.కొయ్యలగూడెంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి చిరువ్యాపారులకు ఉపాధి కల్పిస్తాం.



# యువగళం.. నవ్యాంధ్ర స్వరం

















# మహానాయకుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి నేటికీ 28 ఏళ్లు!

సరిగ్గా ఇదే రోజు1995 సెప్టెంబర్ 1న మహానాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి నేటికీ 28ఏళ్ళు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధి కోసం, విభజన అనంతరం అవశేష అంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అయన చేసిన కృషిని,పడిన తపనను నెమరు వేసుకోవడంలో తప్పులేదని భావిస్తున్నాను. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం ద్వారా తన సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని సార్ధకం చేసుకొనే సువర్ణావకాశం దక్కింది అ మహానాయకుడి.రాజకీయ అవసరాల కన్నా ప్రజలే ముఖ్యమని, ప్రజలే ముందని చెప్పిన, నమ్మిన గొప్ప రాజనీతిజ్ఞుడు చంద్రబాబు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో చంద్రబాబుది గొప్ప చరిత్ర. అబ్బురంగా చెప్పడం కాదు రాజకీయంగా ఎవరు అంగీకరించినా,అంగీకరించక పోయినా 1995 సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రిగా చంద్రబాబు భాధ్యతలు చేపట్టిన నాటి నుండే ఉమ్మడి అంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఆంధ్రప్రదేశ్ ని పాలించిన ముఖ్యమంత్రులలో చంద్రబాబుకి ప్రత్యేకమైన స్థానం వుంది. సరిలేరు అయన కెవ్వరు? అంధ్రప్రదేశ్ని భారత దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్న ప్రగాడ లక్ష్యాన్ని నిర్దేశించుకొని కాలంతో పోటీపడ్డారు. ఒక సామాన్య రైతు కుటుంభంలో పుట్టి పెరిగి తాను చరిత్రలో తన కంటూ ఓ స్థానాన్ని పదిలపరుచుకోవాలన్న పట్టుదలతో ఆయన చేసిన కృషి అందరికి సాధ్యమయ్యే పనికాదు. రాజకీయాలు అయనకు వారసత్వంగా రాలేదు. స్వతంత్ర వ్యక్తిగా వచ్చి మహెూన్నత శక్తిగా ఎదిగిన చరిత్ర ఆయనది. పరిమిత కాలంలో అపరమిత కృషితో ఒక సామాన్యుడు జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని నిరూపించిన చరిత్ర చంద్రబాబుది. నాలుగున్నర దశాబ్దాలుగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్ళు, మరెన్నో సంక్షోభాలను ఎదుర్కొని వాటినే అవకాశాలుగా మలుచుకొని దార్శనికత నేతగా ఎదిగిన మూర్తి,స్ఫూర్తి చంద్రబాబు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజాసంక్షేమమే పరమావధిగా, స్థితప్రజ్ఞతో ఒక ప్రత్యేక జీవన సరళిని అనుసరిస్తున్న వ్యక్తి,అయనకు స్పృశించని అంశాలు కానీ,అవగాహన చేసుకోలేని సబ్జెక్టులు కానీ వుండవు. దేశంలో అందరికంటే అనుభజ్ఞుడైన ప్రజానాయకుడు ఆయన తెలుగు ప్రజలు అందరికంటే ఎక్కువగా అదరించి అక్కున చేర్చుకున్న నాయకుడుగా అయన చరిత్రలో నిలిచిపోతారు. ఏడు పదులు దాటిన వయస్సు అందులో 45 ఏళ్ళు ప్రజాజీవితమే.రెండు దఫాలు మంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా,మరో పదేళ్ళు ప్రతిపక్షనేతగా, విభజన అనంతరం ఏర్పడ్డ నవ్యాంధ్రకు అయిదేళ్ళు ముఖ్యమంత్రిగా,ఇప్పుడు నవ్యాంధ్రలో నాలుగున్నరేళ్లుగా ప్రతిపక్ష నాయకుడుగా వున్నారు.ఇంత సుదీర్ఘ కాలం ప్రజా నాయకుడుగా 1956 నుండి ఇప్పటివరకు సుదీర్ఘ అనుభవంతో అయనతో పోల్చగల దగ్గ నాయకుడు లేడు. కఠోర శ్రమ,క్రమశిక్షణ,విలువలతో కూడిన నియమబద్దమైన జీవన శైలి అయనది. భావితరాల శ్రేయస్సు కోసం, నిరంతర అలోచనలతో, వినూత్న ప్రణాళికలు రూపొందించడంలో ఆయనకు ఆయనే సాటి అని నిరూపించుకొన్న కార్యదక్షుడు.తన దార్శనికతతో తెలుగుజాతి భవితను తీర్చి దిద్దడమే కాకుండా సరికొత్త విధానాలతో నవ్య చరిత్రకు నాంది పలికి దేశ రాజకీయాలలో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థి నాయకుడి నుంచి రాష్ట్రపరిపాలనా సారథి వరకు ,దేశ,రాష్ట్ర రాజకీయాలలో ఎదగాలనుకొనే వారికి చంద్రబాబు ఒక పుస్తకం అని చెప్పాలి.

ప్రపంచ రాజకీయ యువనికపై సుస్పష్టమైన, ప్రణాళిక, దార్శనికత కలిగిన అతికొద్ది మంది నాయకుల్లో చంద్రబాబు ఒకరు. ఆర్థిక అసమానతలు లేని అంధ్రప్రదేశ్ నిర్మాణాన్ని ఆశించి అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టారు. తమ సమస్యలు తామే పరిష్కరించు కోవాలనే సమిష్టి భావనను అలవర్చడానికి 1997 జనవరి 1న జన్మభూమి కార్యక్రమాన్ని రూపొందించారు. అందరు భయపడే రోజుల్లోనే అర్థిక సంస్కరణలు అమలు చేసి సంపద సృష్టికి బీజం వేశారు. వాటి ఫలితాలు సమాజంలోని పేదలకు అందించాలని అరాట పడిన నాయకుడు.అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అంధ్రప్రదేశ్‌ను ఒక అదర్శ వంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దెందుకు 1998 లో స్పష్టమైన విజన్ 2020 డాక్యుమెంటును రూపొందించి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారు. విజన్ 2020 డాక్యుమెంట్‌కు అనుగుణంగా ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలు రూపొందించి సాంకేతిక పరిజ్ఞానంతో 1995-2004 మధ్య అభివృద్ధిని పరుగులు తీయించారు. మధ్యప్రదేశ్, కర్ణాటక ముఖ్యమంత్రులు చంద్రబాబు పరిపాలనతో పోటీ పడటానికి ప్రయత్నించారు. రహదారులు, విద్యుత్తు సంస్కరణలు అమలు, ఓపెన్ స్కై పాలసీ, టెలికాం సంస్కరణలు వంటివి అమలు చేసి దేశ అర్థిక ముఖచిత్రాన్ని మార్చడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి ఏమి తెలియని రోజుల్లో హైదారాబాద్‌లో ఐటీ రంగాన్ని అభివృద్ది చెయ్యడం చంద్రబాబుకే సాధ్యమైంది. అందరికంటే ముందు సాంకేతికాభివృద్దిని గుర్తించి అ దిశగా యువతను నడిపించారు. నాలెడ్జ్ ఎకానమీ సృష్టించాలని ముఖ్యమంత్రిగా అమెరికా వీదుల్లో 14 రోజులు పైకు చేతపట్టుకొని తిరిగి 1998 లో హైటెక్ సిటీని నిర్మించిన సౌధం ఫలితంగా హైదరాబాద్ ను సాఫ్ట్ వేర్ రంగానికే తలమానికంగా నిలిచింది. హైటెక్ సిటీ నిర్మాణంతో సైబరాబాద్ అనే ఒక శివారు నగరమే నిర్మితమైంది అంటే చంద్రబాబు పాలనా ఫలితమే అని చెప్పాలి. ఆ మధ్య మాజీ ప్రణాళికా సంఘం అధ్యక్షులు మాంటేసింగ్ అహ్లువాలియా మాట్లాడుతూ హైదరాబాద్ లో ఐటీ రంగంలో ఉద్యోగాలు చేస్తున్న వారంతా చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పాలని అహ్లు వాలియా అనడం అంటే ఐటీ ఇండియన్ అఫ్ ది మిలినీయంగా ప్రసిద్ధి పొందిన చంద్రబాబు ఖ్యాతి ఎలాంటిదో అర్థం అవుతుంది. చంద్రబాబు విశేష కృషికి అద్భుతవరం హైటెక్ సిటీ.భారీ వేతనాలతో కూడిన లక్షలాది ఉధ్యోగాలు, ఏటా వేల కోట్ల రూపాయల ఐ టీ ఎగుమతులు ఈనాడు సాధ్యమవుతున్నాయి అంటే అనాడు చంద్రబాబు కృషే కారణమని చెప్పాలి. బెంగుళూరు, ముంబైతో పోటీ పడి ఐటీ రంగాన్ని హైదరాబాద్ అకర్షించడానికి చంద్రబాబు చొరవే కారణం. అయన ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు యావత్ భారతదేశాన్నే కాక ప్రపంచ అర్థిక నిపుణులను ఆకర్షించాయి.జంట నగరాలకు తోడు సైబరాబాద్ ను సృష్టించి అంధ్రుల రాజధానికి ప్రపంచపటంలో గుర్తింపు తెచ్చారు. విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు వల్ల ఎంతో మంది యువతీ,యువకులు విదేశాల్లో స్థిరపడి ఉన్నత స్థానాల్లో నిలబడేలా చేసింది.నేడు తెలుగు వారు ప్రపంచం నలుమూలలా వృత్తి, ఉధ్యోగాలలో రాణించి ఎంటర్ ప్రెన్యూర్లుగా ఎదిగారంటే అది చంద్రబాబు దార్శనికత వల్లనే.మహిళలను ప్రబల శక్తిగా మలచడంలో చంద్రబాబు దేశంలో ఒక నిశ్శబ్ద విప్లవం సృష్టించారు. మహిళా సాధికారత సాధించాలని స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు.హైదరాబాద్ లో బిజినెస్ స్కూలు ఇండియన్ ఇని స్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటు, రోడ్ల విస్తరణ, కొత్తరోడ్ల నిర్మాణం,గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్లకు రూపకల్పన, జన్మభూమి, ప్రజలవద్దకు పాలన,వంటి కార్యక్రమాలతో రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు ఎనలేని ప్రోత్సాహం అందించారు.



నేటికీ సరిగ్గా మహానాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టి 28 ఏళ్ళు అయిన సందర్భంగా ప్రత్యేక వ్యాసం.
(నీరుకొండ ప్రసాద్)

ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి జస్టిస్ పున్నయ్య కమీషన్ ఏర్పాటు చేశారు.బీసీలకు 33శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేశారు. నీరు-మీరు కార్యక్రమం ద్వారా జలసంవరక్షణ,భూసార రక్షణ, చెరువుల పూడిక తీత వంటి వినూత్న కార్యక్రమాలతో వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేశారు. రైతుబజార్లు ఏర్పాటు చెయ్యడం రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయం. తుఫానులు వచ్చినా,వరదలు వచ్చినా, కరువు లోచ్చినా అగమేగాలమీద స్పందించే తత్వం అయనది. ప్రకృతి వైపరీత్యాలు విరుచుకు పడినప్పుడు తక్షణం స్పందించి తెలుగు ప్రజలకు అండగా నిలిచి ఆదుకోవడంలోనూ చంద్రబాబు ముందుంటారు. చంద్రబాబు ఆశయాలు విధానాలు ప్రజల ప్రగతి కోసం ఏర్పరుచు కున్నవే. అందుకు స్పష్టమైన అచరణాత్మకమైన ప్రణాళిక అయనది.ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కనిపించే నాయకులున్న ఈ రోజుల్లో నిత్యం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజల వద్దకు పాలన తెచ్చింది చంద్రబాబే.అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్,బ్రిటీష్ ప్రధాని టోనీ బ్లెయిర్ వంటివారు ఆంధ్రప్రదేశ్ ను సందర్శించి చంద్రబాబు పరిపాలనను ప్రశంచించారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగావున్న తొమ్మిదేళ్ల కాలంలో భారతదేశ రాజకీయ నాయకులు ఎవరికి దక్కని గుర్తింపును అంతర్జాతీయ ప్రశంసలు పొందారు. 1978 నుండి నాలుగు దశాబ్దాలుకు పైగా రాజకీయాల్లో అత్యంత క్రియాశీలంగా వ్యవహరించడం ఎలా సాధ్యమైంది అంటు చంద్రబాబు వద్ద బ్రిటన్ ప్రధాని టోని బ్లేయర్ ఆచ్చర్యాన్ని వ్యక్తం చేశారు ఒకసారి. ఒకసారి అంధ్రప్రదేశ్ నుంచి ఒక ఫ్యామిలీ ఆగ్రా వెళ్లారు. అక్కడ తాజ్ మహల్ వద్ద ఒంటె బండి ఎక్కగా.అ బండిని నడుపుతున్న కుర్రవాడు అఫ్ కహా సే ఆయే అని అడగగా విజయవాడ అంటూ ఆ దంపతులు చెప్పగా, అవునా చంద్రబాబు నాయుడు అచ్చా నాయకుడు అని అ కుర్రాడు ఉత్సాహంగా వారి వైపు అనందంతో చూసాడు. అచ్చర్యం ఏమిటంటే అప్పుడు చంద్రబాబు సియంగా కూడా లేరు. ఉత్తరాదిలో ఓ చిన్న పిల్లవాడికి సైతం ఆంధ్రప్రదేశ్ అనగానే చంద్రబాబు గుర్తుకు రావడం అంటే రాష్ట్ర అభివృద్ధి పై ఆయన వేసిన అభివృద్ధి ముద్ర అని చెప్పాలి. ఇంటా,బయట చంద్రబాబు నాయుడు అంటే అందరికి పరిచయం వున్నపేరు.ఇతర రాష్ట్రాలలో రైళ్లలో ప్రయాణిస్తున్నప్పుడు తెలుగువాళ్ళం అని తెలియగానే అక్కడి వాళ్ళు అడిగే మొదటి ప్రశ్న బాబు కైసా హై?అంటూ ఆయనను తమలో కలుపుకొనేవారు.ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడికి పరాయి రాష్ట్రాల్లో అటువంటి ప్రజాదరణ లభించడం అపూర్వం.విదేశాల్లో అయితే ఇక చెప్పనక్కరలేదు.ప్రవాసాంధ్రులకు మన దగ్గర ఓటు కల్పిస్తే రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి అని చెప్పుకోవడం విన్నాం.ప్రపంచ ప్రసిద్ధి పొందిన షికాగో స్టేట్ యూనివర్సిటీ చంద్రబాబుకు గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. 1867లో ఈ యూనివర్సిటీ స్థాపించిన తరువాత ఒక విదేశీ రాజకీయ నాయుడుకి ప్రతిష్టాత్మక పురస్కారం ప్రకటించడం ప్రధమం. దార్శనికత, అసాధారణ ప్రతిభా సామర్థ్యాలు, సంస్కరణా దృక్పధం వున్న చంద్రబాబుకు డాక్టరేట్ ప్రకటిస్తున్నట్లు షికాగో విశ్వవిద్యాలయం పేర్కొన్నది.షికాగో విశ్వవిద్యాలయం చరిత్ర చూసి గౌరవ డాక్టరేట్ తీసుకోవడానికి చంద్రబాబు అంగీకరించారు.పేదరికం లేని సమాజాన్ని సృష్టించాలన్నదే అయన ఆశయం. సమాజంలో అర్థిక అసమానతలు తొలగించాలని, భారతదేశాన్ని అన్ని రంగాల్లో విశ్వగురువుగా ఆవిష్కరించే లక్ష్యంతో పంచ వ్యూహాలతో విజన్ 2047 డాక్యుమెంట్ ను రూపొందించారు ఈ మధ్య చంద్రబాబు.

ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మ గౌరవ చిహ్నంగా నిలిస్తే ,చంద్రబాబు తెలుగువారి ఆత్మ విశ్వాసానికి ప్రతీకగా నిలిచారు. అధికారంలో వున్నా, లేకున్నా, ఏదైనా అధికారిక పనుల్లో విదేశాలకు వెళ్ళినా,ఎప్పుడైనా కుటుంభంతో విదేశాలకు వెళ్ళినా,అఖరికి విమాన ప్రయాణంలో వున్నప్పుడు ప్రజలకు సంభందించిన అంశాల పైనే దృష్టి పెడతారు. ప్రతి పనిని పవిత్ర యజ్ఞంగా భావిస్తారు.లక్ష్యం నిర్ణయించుకొని దాన్ని చేరుకొనేందుకు నిరంతర శ్రమ, వ్యూహం వుండాలి అంటారు.అందుకే నవతరం రాజకీయ నాయకులకు అయనొక పార్యగ్రంధం అని చెప్పాలి.

జాతీయ రాజకీయాలను కూడా చంద్రబాబు ప్రభావితం చేశారు. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ఎన్టీఆర్ కేంద్ర పెత్తనానికి ఎలా కళ్ళెం వేశారో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు,ఆ తర్వాత ఎన్డీఏ ఏర్పాటుకు అంకురార్పణ చేసినవారిలో చంద్రబాబుదే కీలక పాత్ర. ఒకానొక దశలో అయన్ని ప్రధాని కావాలని పార్టీలు అన్నీ కోరినా తాను రాష్ట్రానికే అంకితం అని స్పష్టం చేసిన నాయకుడు. దేశ ప్రధానుల నియామకంలో రెండుసార్లు ముఖ్యపాత్ర వహించారు. రాష్ట్ర పతులుగా శ్రీ కెఅర్ నారాయణయన్ ను,శ్రీ అబ్దుల్ కలాం ఎంపికలోనూ కీలక పాత్ర పోషించారు. చంద్రబాబుకు నిజమైన అభిమానులు అనేక మంది వున్నారు.ప్రతిఫలం గురించి అలోచించ కుండా కేవలం రాష్ట్ర ప్రయోజనాలు,లేక పార్టీ ప్రయోజనాలు కోసం అయన్ని అభిమానించేవారు కోకొల్లలు. అయన పాలనలో రాష్ట్ర ప్రయోజనాలు పదిలంగా ఉంటాయని అందరి నమ్మకం.అంతేకాదు ప్రతి కార్యకర్తని పేరుతొ పలకరించి వాళ్ళ మంచి, చేడు తెలుసుకుంటారు అయన.

రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రను అభివృద్ధి చెయ్యడానికి చంద్రబాబు తనను తాను రాష్ట్రానికి సమర్పించుకున్నారు. అమరావతిని అద్భుతంగా నిర్మించి రాష్ట్ర ఆదాయం పెంచాలని, యువతకి ఉపాధి కల్పించాలని చంద్రబాబు తపన పడ్డారు.అమరావతి నిర్మాణం పూర్తయితే ఐదు కోట్ల ప్రజల ప్రస్థానం మరో మలుపు తిరిగి ఐదు కోట్ల ప్రజల తలరాతలు అపూర్వం అయ్యేవి. చంద్రబాబు పిలుపుకు స్పందించి 29 గ్రామాల నుండి 28 వేల మంది రైతులు రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలు భూములు ఇవ్వడం గర్వకారణం. ఇది ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరగలేదు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో నవ్యాంధ్ర అద్భుత ప్రగతి సాధించింది. 17సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో అంధ్రప్రదేశ్ దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచింది. అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా అంధ్రప్రదేశ్ ను దేశం ముందు నిలిపారు చంద్రబాబు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా సంక్షేమ పథకాలు అమలులో దేశంలో అంధ్రప్రదేశ్ ని ఆదర్శంగా నిలిపారు. నిరుపేదలు, రైతులు, మహిళలు, కార్మికులు, దళితులు ఇలా అన్ని వర్గాల జీవనాన్ని గుణాత్మకంగా మార్చేందుకు బృహత్తర లక్ష్య సాధన కోసం విలక్షణమైన ఎన్నో సామాజిక పథకాలకు శ్రీకారం చుట్టి బడుగుల బతుకుల్లో భాగ్యోదయం కల్పించేందుకు 100కి పైగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచారు చంద్రబాబు.అర్థిక ఇబ్బందులలో వున్న రైతులను అదుకొనేందుకు రూ15,500 కోట్లు రుణ మాఫీ చెసారు. రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా మార్చాలన్న దృఢ సంకల్పంతో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నాలుగున్నరేళ్లలో ఎన్నడూ లేని విధంగా రూ.67 వేల కోట్లు ఖర్చు చేశారు. రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీరు అందించాలన్న దృఢ సంకల్పంతోదశాబ్దాలుగా కాగితాలకే పరిమితమైన ఆంధ్రప్రదేశ్ ను సస్య శ్యామలం చేసే భారీ ప్రాజెక్టు పోలవరంను 70శాతం పూర్తిచేశారు. పట్టిసీమ పూర్తి చేసి కృష్ణా,గోదావరి నదులు అనుసంధానం అనే అదర్శాన్ని నిజం చేసి చూపిన ఒక వజ్ర సంకల్పుడు చంద్రబాబు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు కల్పించి,పరిశ్రమలు ఆకర్షించి,ఉపాధి కల్పించారు. పారిశ్రామిక ప్రగతి పరుగుల వెనుక చంద్రబాబు కఠోర శ్రమ ఉంది.అయన హయాంలోవేలకోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయంటే చంద్రబాబు పాలనా దక్షతే దానికి కారణ. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశంలోనే వ్యాపార అనుకూల రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ను మొదటిస్థానంలో నిలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లోనూ దేశంలో మరే రాష్ట్రం సాధించనంత వృద్ధిరేటును అంధ్రప్రదేశ్ సాధించడం గర్వకారణం.ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని వినియోగించుకొని విన్నూత్న విధానాలతో ఆదాయ వనరులు పెంచారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారు. సమ్మిళిత, సుస్థిరత అభివృద్దే లక్ష్యంగా పనిచేసి అంధ్రప్రదేశ్ వృద్దిరేటు 11.2శాతం సాధించారు. చంద్రబాబు దీర్ఘకాలం అదికారంలో కొనసాగి వుంటే హైదారాబాద్ వంటి నగరాన్ని నవ్యాంధ్రలోను నిర్మించేవారు.విశాఖ పట్నాన్ని ఒక సిలికాన్ వ్యాలీగా,అమరావతిని సకల విద్యలకు కాణాచిగా, తిరుపతి శ్రీ సిటీని ఒక పారిశ్రామిక హబ్‌గా మార్చేవారు. అందుకే జాతికోసం, జగతికోసం, ప్రగతి కోసం మళ్ళీ చంద్రబాబు రావాలని ప్రజల ఆకాంక్ష.చీకట్లు కమ్మిన అంధ్రప్రదేశ్ లో మళ్ళీ వెలుగులు విరజిమ్మాలి అంటే మళ్లి చంద్రబాబు పాలన రావాలని ప్రజలు అకాంక్షిస్తున్నారు.

బాబాయ్‌ని గొడ్డలితో నరికినవారు బయట..

# జగన్‌కి చిన్న గాయం చేశాడని ఓ దళితుడు ఐదేళ్లుగా జైల్లోనా: వర్ల

- కోడికత్తి కేసు నిందితుడు శ్రీనివాస్ ఇంకెంత కాలం జైలులో ఉండాలి
- ఇప్పటికి 1685 రోజులు రిమాండ్ ఖైదీగా జైల్లో ఉంచారు
- జగన్ కోర్టుకు వస్తే తప్ప అతడికి విముక్తి ఉండదా?
- దేశంలో కొన్ని వర్గాలకు, ముఖ్యంగా దళిత జాతికి పూర్తిగా స్వాతంత్ర్యం వచ్చినట్లుగా లేదు

అమరావతి (చైతన్యరథం): కోడికత్తి కేసులో నిందితుడు శ్రీనివాస్ ఇంకా ఎంతకాలం రిమాండ్ ఖైదీగా జైలులో ఉండాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. జగన్‌కు దయ కలిగి, కోర్టుకు వస్తే తప్ప శ్రీనివాస్‌కు విముక్తి ఉండదా అని అడిగారు. దేశంలో ఇంకా కొన్ని వర్గాలకు, ముఖ్యంగా దళిత జాతికి పూర్తిగా స్వాతంత్ర్యం వచ్చినట్లుగా లేదని, ఏం పెద్ద నేరం చేశాడని దళిత జాతికి చెందిన శ్రీనివాస్‌ను కోడికత్తి కేసులో గత 1685 రోజులుగా రిమాండ్ ఖైదీగా ఉంచారని నిలదీశారు. గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ కోడికత్తితో జగన్ భుజానికి గుచ్చితే 1685 రోజులు రిమాండ్‌లో ఉంచాలా అని ప్రశ్నించారు. బాబాయ్‌ని గొడ్డళ్లతో నరికి, తలను ఛిద్రం చేసినవాళ్లు మాత్రం వెంటనే బయటకు వస్తారు.. ఇదెక్కడి న్యాయం. శ్రీనివాస్ దళితుడు గనుకనే చిన్న హత్యాయత్నం కేసులో 1685 రోజులుగా జైల్లో ఉంటున్నాడు. అందుకే దళితులకు ఇంకా మన దేశంలో పూర్తి స్వాతంత్ర్యం రాలేదని దళిత వర్గానికి చెందిన వ్యక్తిగా నేనంటున్నా. ఇదేమైనా పార్వతీపురం కుట్రా, చెంచల్ గూడ జైలు బ్రేకింగ్ కేసా, ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొట్టే కేసా, బందిపోట్లు వందల మందిని ఊచకోత కోసిన కేసా, టెర్రరిస్టులు తాజ్ హోటల్‌ని భస్మీపటలం చేసిన సంఘటనా, నక్సలైట్లు అనేకమందిని పొట్టన పెట్టుకున్న కేసా, కేవలం చిన్న నేరమే గదా? 2018 అక్టోబర్ 20వ తేదీన విశాఖపట్నం విమానాశ్రయంలో ఒక దళిత యువకుడు కోడికత్తితో జగన్ భుజంపై పొడిస్తే అతనికి ఇంత పెద్ద శిక్షా? భుజంపై గాయమైందని పోలీసులు కేసు నమోదు చేయడానికొస్తే.. ఆంధ్ర పోలీసులపై నమ్మకం లేదన్న వ్యక్తి జగన్. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని అడుగుతున్నా.. ఏ చట్టం చెబుతోంది? చిన్న కోడికత్తి గుచ్చిన నేరానికి 1685 రోజులు జైల్లో వేయమని? జగన్ ఆడిన డ్రామాలో భాగంగానే హైదరాబాద్‌లో తెలిసిన డాక్టర్ వద్ద అర సెంటీ మీటర్ గాయానికి 9 కుట్లు వేసి చికిత్స చేయించుకున్నారు. దళిత వర్గానికి చెందిన పేద యువకుడు శ్రీనివాస్ 1685 రోజుల నుంచి రిమాండ్ ఖైదీగా జైల్లో వుండడం పట్ల న్యాయవ్యవస్థ సమాధానం చెప్పాలి. ప్రజల్లో సానుభూతి కలిగించి జగన్‌ను అధికార పీఠం ఎక్కించాలనుకున్న కుట్రలో సమిధగా మారిన వ్యక్తికి.. ఇదా సీఎం ఇచ్చే బహుమానం? జగన్ మేలు కోరిన వ్యక్తిని జైల్లో వేయించి శిక్షిస్తారా? ఇదెక్కడి న్యాయం? అందరు పౌరుల్లా మన దేశంలో దళితులకు సమాన హక్కులు లేవని ఈ సంఘటన నిరూపిస్తోంది. అధికార పార్టీలో ఉన్న దళిత ఎమ్మెల్యేలు, మంత్రులకు అనవసరంగా ఒక దళితుడు పడుతున్న ఇబ్బందులు, కష్టాలు కనిపించవా? ఎందుకు స్పందించరు? వైసీపీ దళిత ఎమ్మెల్యే, మంత్రుల నోరు పెగలదేమి? జగన్ నిజంగా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే దళిత యువకుడు శ్రీనివాస్ విషయంలో నోరు విప్పి సమాధానం చెప్పాలి. దళిత బిడ్డ విషయంలో సీఎంతోపాటు న్యాయ వ్యవస్థ సమాధానం చెప్పకపోతే దళితులకు స్వాతంత్ర్యం రానట్టే లెక్క. జగన్‌కు దయ కలిగి, కోర్టుకు వస్తే తప్ప శ్రీనివాస్‌కు విముక్తి ఉండదు? శ్రీనివాస్‌కు బెయిల్ ఇచ్చి, బయటకు వస్తే జగన్ నాటకం బయట పడుతుందని జగన్, ఇతర కుట్రదారులు పన్నిన పన్నాగమే ఇది. ఇప్పటికైనా దళిత బిడ్డ శ్రీనివాస్‌కు జరుగుతున్న అన్యాయం పట్ల సీఎం, న్యాయ వ్యవస్థ స్పందించి.. అతడికి విముక్తి కల్పించాలని, దళిత వర్గానికి చెందిన వ్యక్తిగా విజ్ఞప్తి చేస్తున్నానని వర్ల రామయ్య అన్నారు.



## ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదలపై ఎవరెవరో ఏదేదో మాట్లాడుతున్నారు

### రాష్ట్రపతి భవన్‌కు రాజకీయ రంగు పులిమారని పురందేశ్వరి ఆగ్రహం

విజయవాడ: ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదలపై ఎవరెవరో ఏదేదో మాట్లాడుతున్నారని, వాటికి తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. రాష్ట్రపతి భవన్లో జరిగిన ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల కార్యక్రమానికి కుటుంబం అంతా వెళ్లి హాజరయ్యాం. దీన్ని తప్పుపడతారా? ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి.. రాష్ట్రపతి భవన్‌కు రాజకీయ రంగు పులిమారు అని మండిపడ్డారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలపై తాను స్పందించనని అన్నారు. మరోవైపు పేదల కోసం కేంద్రం గ్యాస్ ధరను రూ.200 తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంటే దాన్ని రాజకీయం అనడం సరికాదని పురందేశ్వరి అన్నారు. ఏపీలోని హిందూ దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో అన్యమతస్తులను నియమిస్తున్నారని ఆరోపించారు. హిందువుల మనోభావాలు దెబ్బతిన్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాము దేవాలయాల వద్ద సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టామని చెప్పారు.

## వైసీపీకి రాజీనామా

విజయనగరం: వైసీపీ గజపతినగరం నియోజకవర్గ నాయకుడు కొండపల్లి కొండలరావు పార్టీకి రాజీనామా చేశారు. వైసీపీ సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పార్టీ విజయనగరం జిల్లా బాధ్యులకు కొండలరావు లేఖ రాశారు. టీడీపీ నేత కె.ఎ.నాయుడు ఆధ్వర్యంలో బుధవారం పార్టీ అధినేత చంద్రబాబును తన కుమారుడు శ్రీనివాసరావుతో పాటు కొండలరావు కలిశారు. ఈ క్రమంలో గురువారం ఆయన వైసీపీకి రాజీనామా చేశారు.

## అనంతబాబు తరహాలో డోర్ డెలివరీ చేస్తామన్నారు

### జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై వైసీపీ కార్యకర్త ఆరోపణ

కడప:జమ్మలమడుగు వైసీపీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరులు తనను కిడ్నాప్ చెసి గంటన్నరపాటు దాడికి పాల్పడ్డారని సొంతపార్టీ కార్యకర్త శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నుంచి సస్పెండైన నేత గంగవరం శేఖర్‌రెడ్డికి మద్దతు పలుకుతున్నాననే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే ఆదేశాలతో అతడి అనుచరులు తనపై దాడి చేశారని ఆరోపించారు. కడప ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో గంగవరం శేఖర్ రెడ్డికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతుండటంతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఫేస్‌బుక్‌లో నేను పోస్ట్ పెట్టాననే ఉద్దేశంతో కిడ్నాప్ చేసి నన్ను కొట్టారు. మాజీ డ్రైవర్ మృతదేహాన్ని ఎమ్మెల్సీ అనంతబాబు ఎలా డోర్ డెలివరీ చేశారో అలా చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యకు పట్టిన గతే పడుతుందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే అంతుచూస్తామని.. చంపుతామని వార్నింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి బెదిరింపులతో భయపడ్డా. కానీ.. గంగవరం శేఖర్‌రెడ్డి సహాయ సహకారాలు అందించడంతో పోలీసులుకు ఫిర్యాదు చేశా అని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

# సీఎం తరపు న్యాయవాది చెప్పేవన్నీ అబద్దాలే

- కోడికత్తి కేసు నిందితుడు శ్రీనివాస్ న్యాయవాది అబ్దుల్ సలీం -

అమరావతి: కోడికత్తి కేసులో ముఖ్యమంత్రి జగన్ తరపు న్యాయవాది ఇనకొల్లు వెంకటేశ్వర్లు చెబుతున్నవన్నీ అబద్దాలేనని.. అవే అబద్దాలను సాక్షి పత్రికలో ప్రచురించారని ఈ కేసులో నిందితుడు శ్రీనివాస్ తరపు న్యాయవాది అబ్దుల్ సలీం అన్నారు. గురువారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ మేనల్లుడి వద్ద కోడికత్తి లభించిందని.. తన క్లయింట్ వద్ద కాదని.. దానికి ఆధారాలు ఉన్నాయన్నారు. అనాడు ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ అక్రమంగా కరణం ధర్మశ్రీ, రాజన్న దొర, కొండా రాజీవ్ గాంధీ, కృష్ణకాంత్, సుధాకర్‌లను ఎయిర్ పోర్టు వీఐపీ లాంజ్‌లోకి తీసుకువచ్చారని, వారి వద్ద ఎలాంటి పాసులు, అనుమతులు లేవని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు.

తన కక్షిదారుకు ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదని, నాలుగేళ్లుగా జగన్ రెడ్డి సీఎంగా ఉండి ఏం చేస్తున్నారని న్యాయవాది అబ్దుల్ సలీం ప్రశ్నించారు. ఇంత వరకూ ఆయన సిట్ రికార్డులను ఎన్ఐఏకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ రెడ్డితో, కేంద్ర ప్రభుత్వంతో ఎన్ఐఏ కుమ్మక్కు అయ్యిందని, తన క్లయింట్‌పై అసత్య ప్రచారం చేసి అభియోగాలు మోపి.. జైలులో ఉంచారని అన్నారు. ఐదేళ్లుగా జైలులో ఉంచి బెయిల్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. దళితుడైన తన క్లయింట్‌కు ఇప్పటికైనా న్యాయం జరగాలని కోరారు. జగన్ కోర్టుకు రావాలి... అప్పుడు అతని లాయర్ చెప్పినవన్నీ అబద్దాలని నిరూపిస్తానని న్యాయవాది అబ్దుల్ సలీం స్పష్టం చేశారు.

# సోనియా, రాహుల్‌తో షర్మిల భేటీ

కేసీఆర్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని వ్యాఖ్య

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ గత కొంతకాలంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రచారం వాస్తవ రూపం దాల్చింది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను ఢిల్లీలో గురువారం షర్మిల కలుసుకున్నారు. ఈ భేటీ దాదాపు గంటన్నరపాటు జరిగింది. వైఎస్సార్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే షర్మిలకు ఎలాంటి ప్రాధాన్యత ఇస్తారు.. ఆమెకు ఏ హోదా కల్పిస్తారు..ఆమె సేవలను ఎక్కడ, ఎలా వినియోగించుకుంటారు.. అనే అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. సమావేశం అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ, సోనియా, రాహుల్ గాంధీలతో సమావేశమయ్యానని చెప్పారు. తమ మధ్య నిర్మాణాత్మకమైన చర్చలు జరిగాయని తెలిపారు. తెలంగాణ ప్రజల బాగు కోసం వైఎస్సార్ బిడ్డ ఎప్పుడూ పని చేస్తూనే ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందనే విషయాన్ని అందరితో చెపుతున్నానని అన్నారు. ఢిల్లీ నుంచి ఈరోజే హైదరాబాద్ కు తిరిగి వెళ్తున్నానని తెలిపారు. మీడియా ప్రతినిధులు అడిగిన ఇతర ప్రశ్నలకు ఆమె సమాధానం చెప్పలేదు. తర్వాత మాట్లాడదామని, తనను వెళ్లనివ్వండని కోరుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. తాజా పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ లో షర్మిల చేరిక ఇక లాంఛనమే అని చెప్పుకోవచ్చు. తెలంగాణలో ఆమెకు ఎలాంటి బాధ్యతను అప్పచెపుతారు? ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు? అనే విషయాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తొలుత ఆమె ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే వార్తలు వచ్చాయి. అయితే జగన్‌ను కట్టడి చేసేందుకు ఆమెకు ఏపీ బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందుకోసం ఆమెను కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపించే అవకాశం ఉందంటున్నారు.

# వైకాపా ప్రభుత్వంపై విరుచుకపడ్డ పులివర్తి నాని

### యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర

తిరుపతి (చైతన్యరథం): చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర చేపట్టారు. పులివర్తి నాని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రామచంద్రాపురం మండలంలో ఇసుక మాఫియా, మట్టి మాఫియా, భూకబ్జా, ఇళ్ల స్థలాలు అమ్ముకోవడం విపరీతంగా పెరిగిపోయాయని మండిపడ్డారు. చంద్రగిరి నియోజకవర్గంలోని రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర ఉన్న శ్రీ జలకంటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడనుండి నుంచి రామచంద్రాపురం మండలం కూదలి వరకు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతుగా 2000 మంది కార్యకర్తలతో పులివర్తి నాని సంఘీభావ యాత్ర చేపట్టారు. రామచంద్రాపురం మండలం అడవి ప్రాంతం శ్రేష్టంగా, పంట పొలాలకు, పాడి పశువులకు నిలయంగా ఉంది అటువంటి ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలకు హాని కలిగించే పారా కెమికల్ ఫ్యాక్టరీని ఎన్ఆర్ఐ నిధులతో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ ప్రయత్నాన్ని విరమించకపోతే ప్రజలతో కలిసి పోరాడేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ప్రస్తుత ఓటర్ నమోదు కార్యక్రమంలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, బూత్ ఇన్చార్జులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మనం పై పెట్టే అక్రమ కేసులకు ఎవరూ భయపడవద్దని మీ వెంట నేను ఉన్నానని భరోసా ఇచ్చారు.



# పార్టీ సంక్షేమ నిధికి రూ. 25 లక్షలు విరాళం

## గల్ఫ్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు రావి రాధకృష్ణమూర్తి సేవలను కొనియాడిన పార్టీ అధినేత చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధికి తన వంతు చేయూతగా గల్ఫ్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షులు రావి రాధకృష్ణ మూర్తి రూ.25 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు గురువారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అమరావతిలో కలుసుకుని ఈ విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసిన రాధకృష్ణ... అధినేత ఆశీస్సులు పొందారు. గల్ఫ్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షులుగా పార్టీకి అందిస్తున్న సేవలను, పార్టీ సంక్షేమ నిధికి రూ. 25 లక్షలు విరాళంగా అందించడం స్ఫూర్తిదాయకమని రాధకృష్ణను చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా రాధకృష్ణ మాట్లాడుతూ... నిత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, సమాజ అభివృద్దే జీవిత ధ్యేయంగా, రాజకీయ విలువలు కలిగిన దార్శనికులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పార్టీకి సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. తండ్రి ఆశయాలను అందిపుచ్చుకున్న యువ నాయకులు, యువగళం పాదయాత్రతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెల్లో నారా లోకేష్ చెరగని ముద్ర వేసుకున్నారని, అధికార పార్టీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు నడుం బిగించిన లోకేష్... 200 రోజుల పాటు యువగళం పాదయాత్ర పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడానికి నావంతుగా కృషి చేస్తానని, నా చేయూతగా తెలుగుదేశంపార్టీ సంక్షేమ నిధికి రూ.25 లక్షలు విరాళం



అందించడం సంతోషంగా ఉందన్నారు.

# యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు

### గుంటూరులో మొహ్మద్ నసీర్ సంఘీభావ యాత్ర



గుంటూరు (చైతన్యరథం): యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులు చోటుచేసుకోవడం ఖాయమని, 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. గురువారం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు నసీర్ తన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నసీర్ అహ్మద్ మాట్లాడుతు జగన్‌రెడ్డి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను యువత భవిష్యత్తు కోసం వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రారంభమైన పాదయాత్ర అంచెలంచెలుగా అన్నివర్గాల ప్రజలతో జనసునామీగా మారి అధికార పక్షానికి నిద్రలేకుండా చేస్తుందన్నారు. ఈ జన ప్రవాహాన్ని చూసి ఓటమి భయంతో కొంత మంది పెయిడ్ ఆర్టిస్టులను, పేటీయం బ్యాచ్ తో విష ప్రచారం మొదలు పెట్టారని అన్నారు. యువగళం పాదయాత్ర 400 రోజులు పూర్తయ్యే సరికి వైసీపీ రాష్ట్రంలో కనుమరుగువడం ఖాయమన్నారు.

# సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఉంది

### విశాఖలో టీడీపీ నేతల సంఘీభావ ర్యాలీ



విశాఖ (చైతన్యరథం): నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. స్వీట్ల పంపకం, పలు చోట్ల అన్నదానాలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘీభావ ర్యాలీలు హోరెత్తాయి. తెలుగు తమ్ముళ్లంతా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. విశాఖలో టీడీపీ నేతలు లోకేష్ కు సంఘీభావంగా యాత్ర చేపట్టారు. తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, విశాఖ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ శ్రీ భరత్ తదితరులు యువగళం సంఘీభావ యాత్రలో పాల్గొన్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని, లోకేష్ చేపట్టిన యాత్రకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు.

# లోకేష్‌కు సంఘీభావంగా ఎంపీ రామ్మోహన్‌నాయుడు భారీ ర్యాలీ

### యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకులకు వెన్నుల్లో వణుకు - రాబోయే రోజుల్లో ఫ్యాన్ రెక్కలు విరిగిపోవడం ఖాయం

శ్రీకాకుళం (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకులకు వెన్నుల్లో వణుకు మొదలైందని, యువగళం పూర్తయ్యేసరికి ఫ్యాన్ రెక్కలు విరిగిపోవడం ఖాయమని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు వ్యాఖ్యానిం చారు. యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా లోకేష్ కు మద్దతు తెలుపుతూ శ్రీకాకుళంలోని సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురంలో సంఘీభావ యాత్ర చేపట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుతో భారీస్థాయిలో డీజే, బాణాసంచాలతో యువగళానికి సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్యలపై పోరాటమే లక్ష్యంగా నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులుగా 2709 కిలోమీటర్ల మేర దిగ్విజయంగా కొనసాగుతోందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ 2024 ఎన్నికలలో టీడీపీ వచ్చిన అనంతరం చేపట్టబోయే అభివృద్ధిపై నిర్దిష్టమైన హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్యమైన స్పందన చూసి అధికార పార్టీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, అయినా వాటిని లెక్కచేయక లోకేష్ ముందుకు సాగిపోతున్నారని అన్నారు. తల్లి భువనమ్మ



ఆశీస్సులతో మొదలైన నారా లోకేష్ యువగళం పాదయాత్ర... రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతంగా కొనసాగుతోందన్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతోందని, 2024 ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు కోసమే యువగళం పాదయాత్ర



### - ఉదయగిరిలో యువగళం సంఘీభావ పాదయాత్ర
### - బొల్లినేని వెంకట రామారావు

ఉదయగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు సంఘీభావంగా ఉదయగిరి పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. గండిపాలెం రోడ్డు మీదుగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మార్కెట్ ప్రాంతం నుంచి బస్టాండ్ సెంటర్‌కు సుమారు 1000 మందితో ఈ ర్యాలీ నిర్వహించారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ పలు నినాదాలతో టీడీపీ కార్యకర్తలు ఈ ర్యాలీలో హోరెత్తించారు. ర్యాలీ అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వైసీపీ కనుమరుగై పోతుందని ప్రజలు వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన విశ్వాసఘాతకుడు జగనని పేర్కొన్నారు. నమ్మిన వారిని మోసం చేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి తాను మాత్రం కుబేరుడుగా ఉండాలని నిరంతరం ప్రయత్నిస్తున్నాడని ఇకపై జగన్ ఆటలు చెల్లవన్నారు. రాబోయేది రామరాజ్యమని ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్ర పునర్వైభవం అని పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తనకు మెండుగా ఉన్నాయని రెండోసారి ఎమ్మెల్యేగా బలపరిస్తే నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి బొల్లినేని వెంకట రామారావును బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువగళం ర్యాలీలో పాల్గొన్న మాజీ జడ్పీచైర్మన్ చెంచలబాబు యాదవ్ అన్నారు. మినీ మహానాడులో చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనీ ఫెస్టోలోని ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో అమలుపరుస్తామన్నారు.

# వైసీపీ ప్రభుత్వం పని అయిపోయింది : పాశిం సునీల్ కుమార్

### యువగళం పాదయాత్రకు సంఘీభావ యాత్ర

గూడూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా యువగళం పాదయాత్రకు మద్దతుగా మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ గూడూరు 2వ పట్టణం కోర్టు సెంటర్ నుండి గాంధీనగర్ - ఇందిరమ్మ కాలనీ వరకు నాయకులు కార్యకర్తలతో కలసి సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతూ చేపట్టిన యువగళం పాదయాత్ర కొనసాగుతుంటే ఈ ప్రభుత్వం గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, అడుగడుగున అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి అయ్యే సరికే ఈ ప్రభుత్వం పని అయిపోతుందన్నారు. రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని, తెలుగుదేశం శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ, నేటి నుండి ప్రారంభం కానున్న భవిష్యత్తుకు గ్యారెంటీ -



ఇది బాబు షూరిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సునీల్ కుమార్ పిలుపునిచ్చారు.

# యువగళానికి తోడుగా.. పసుపుదళం

## పాదయాత్ర 200 రోజులు పూర్తైన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సంఘీభావ యాత్రలు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర చరిత్రను తిరగరాసే యువహోరుగా నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సంఘీభావ యాత్రలు చేపట్టారు. డప్పు వాయిద్యాలు, తీన్మార్ దరువుల మధ్య పాదయాత్రలు హోరెత్తాయి. పాదయాత్రకు పోలీసులు, ప్రభుత్వం, అధికార పార్టీ నేతలు రకరకాలుగా అడ్డంకులు సృష్టించినప్పటికీ వాటిన్నంటినీ అధిగమిస్తూ నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర చారిత్రాత్మకం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకోసం ప్రజా నీరాజనాలతో సాగుతున్న యువగళం పాదయాత్ర జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడబోతోందన్నారు. జగన్ రెడ్డి అరాచకానికి బలైపోయిన





వారికి భరోసా కల్పిస్తూ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వలస పోతున్న యువతకు అండగా ఉంటాననే నమ్మకం కలిగిస్తూ నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్ర చరిత్ర సృష్టించడం ఖాయమన్నారు. ఉద్యోగాలు, ఉపాధి, సంక్షేమం, అభివృద్ధే అజెండాగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోందని నేతలు పేర్కొన్నారు.

జగన్ రెడ్డి అలవికాని హామీలు, అబద్దపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. అభివృద్ధి లేని రాష్ట్రంగా ప్రపంచం ముందు ఏపీ ప్రతిష్ఠను మసకబార్చారు. ఇసుక, మద్యం, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, మైనింగ్‌తో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారు. ప్రజలకు చెందాల్సిన సంపదను తాడేపల్లి కొంపలో గుట్టలుగా పేర్చుకుంటున్నాడు. మద్యంలో సుమారు రూ.50 వేల కోట్లు, ఇసుకలో రూ.40 వేల కోట్లు సహా మొత్తంగా నాలుగేళ్లలో సుమారు రూ.3లక్షల కోట్లు దోచుకున్న దోపిడీదారుడు జగన్ రెడ్డి. సంక్షేమాన్ని బూచిగా చూపిస్తూ.. పేదలను దగా చేస్తున్నాడు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి ప్రజలకు చేసిన మోసాన్ని, దగాని ప్రజలు గుర్తించారు. మళ్లీ అధికారం ప్రశ్నార్ధకమని తెలిసి.. దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. జగన్ రెడ్డి దగా, దుర్మార్గపు పాలనకు యువగళం పాదయాత్ర పాతరేయబోతోందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు గుమ్మడి సంధ్యా రాణి, కూన రవికుమార్, జ్యోతుల నవీన్, గన్నీ వీరాంజనేయులు, నూకసాని బాలాజీ, జి నరసింహయాదవ్, జీవీ అంజనేయులు, పులివర్తి నాని, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు దేవినేని ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పరిటాల సునిత, కొండ్రు మురళీమోహన్, బండారు సత్యనారాయణమూర్తి, గొల్లపల్లి సూర్యరావు, కిడారి శ్రావణ్, పల్లె రాఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చియ్య చౌదరి, గద్దె రామ్మోహన్, వేగుళ్ళ జోగేశ్వరరావు, డోలా బాలా వీరాంజనేయస్వామి, నిమ్మల రామానాయుడు, వేలూరి సాంబశివరావు, అనగాని



సత్యప్రసాద్, నియోజకవర్గ ఇంఛార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళంతో వైసీపీ పాలనకు చరమగీతం

**-ఆచంట నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బోళ్ళ సతీష్ బాబు**



పెనుగొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర రాష్ట్రంలో వైసీపీ పాలనకు చరమగీతం పాడుతుందని టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్, ఆచంట నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బోళ్ళ సతీష్ బాబు చెప్పారు. యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తయిన సందర్భంగా తెలుగుయువత ఆధ్వర్యంలో పెనుగొండలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. పెనుగొండ కాలేజీ సెంటర్ నుండి మార్కెట్ రోడ్ మీదుగా సిద్ధాంతం రోడ్డు వరకూ తెలుగుయువత కార్యకర్తలు యువగళం జెండాలు చేతబూని పాదయాత్ర చేశారు. సిద్ధాంతం రోడ్డు సెంటరులో యువగళం 200 రోజుల విజయోత్సవ కేకును పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామల సోని శాస్త్రి దంపతులు కట్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు సతీష్ బాబు మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలలోకొత్త చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో లోకేష్ పాదయాత్ర విజయవంతంగా జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో ఆచంట నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు మద్దింశెట్టి వెంకటేష్, ఆచంట మండల తెలుగుయువత అధ్యక్షులు కేతా మురళి, పెనుమంట్ర మండల తెలుగుయువత అధ్యక్షులు తేతలి దుర్గారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మన్నె తేజ, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలుకూరి ప్రసన్నకుమార్, టీఎన్ఎస్ఎఫ్ ఆచంట నియోజకవర్గ ప్రధానకార్యదర్శి జక్కంశెట్టి చంద్రశేఖర్, పెనుగొండ మండల తెలుగుయువత అధ్యక్షులు మండా ప్రసాద్, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు కట్టా గణేష్, ఐటిడిపి జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్ ఖైరిశెట్టి, యువ నాయకులు పితాని చైతన్య తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్రంలో లోకేష్ ప్రభంజనం నడుస్తోంది

**- మాజీ మంత్రి గొల్లపల్లి**

మలికిపురం (చైతన్యరథం): రాష్ట్రంలో యువగళం పాదయాత్రతో లోకేష్ ప్రభంజనం నడుస్తోందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గొల్లపల్లి ఆధ్వర్యంలో మల్కిపురం నుండి గుడిమెల్లంక వంతెన వరకు సుమారు మూడు కిలోమీటర్లు నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, రాజోలు ఎంపిపి కేతా శ్రీను, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధానకార్యదర్శి మంగెన భూదేవిలతో కలసి తీన్మార్ డప్పులతో, బాణసంచా కాల్పులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ తాత ఎన్టీఆర్ కు తగ్గ మనవుడిగా, తండ్రి చంద్రబాబుకి తగ్గ తనయుడిగా యువగళం పాదయాత్రతో విమర్శకుల నోర్లు మూయిస్తూ లోకేష్ గొప్ప నాయకుడిగా ఎదిగారని, అతి చిన్న వయస్సులో పాదయాత్రతో ఒక చరిత్ర సృష్టించాడని గొల్లపల్లి అన్నారు. పాదయాత్రలో సామాన్య ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వారికి భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారని, పాదయాత్రకు వైస్సార్సీపీ ప్రభుత్వం అనేక ఆటంకాలు సృష్టించినప్పటికీ అన్నింటినీ అధిగమించి ఈ ప్రభుత్వానికి సింహస్వప్నంలా మారాడని, రాష్ట్ర రాజకీయాలలో లోకేష్ యుగం మొదలైందని గొల్లపల్లి అన్నారు. లోకేష్ అడుగు పెట్టిన చోటల్లా జన సంద్రంగా మారిపోతుందని అన్నారు. పాదయాత్రలో దారి పొడవునా గొల్లపల్లి అభిమానులు దుశ్శాలువాలు కప్పి పూల దండలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక



కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు కాండ్రేగుల భవానీ లావణ్య, తెలుగుమహిళ జిల్లా అధికార ప్రతినిధి బందెల పద్మ, ఎఎంసి మాజీ ఛైర్మన్లు కాండ్రేగుల సత్యనారాయణ, చెల్లింగి అబ్బులు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల టిడిపి అధ్యక్షులు అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, తెలుగు రైతు జిల్లా ప్రధానకార్యదర్శి కసుకుర్తి త్రినాధస్వామి, తెలుగుయువత నాయకులు చిట్టూరి సంతోష్(కిట్టు), గుబ్బల విక్రమ్, దొంగ రవి, పృథ్వీ, టిడిపి నాయకులు చాగంటి స్వామి, అడబాల విజయ్, గుబ్బల కుమార్, అంతర్వేదిపాలెం పుల్లయ్య, తాడి సత్యనారాయణ, అడబాల సాయి బాబు, ఈలి శ్రీనివాస్, మెరుగుమువ్వల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యువగళం పాదయాత్రకు సంఘీభావం

## యువతలో స్ఫూర్తి నింపుతున్న యువగళం

- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ (చైతన్యరథం) : నారా లోకేష్ రాష్ట్రం లోని యువతకు భరోసా కల్పించేందుకు చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలోని యువత కు స్ఫూర్తిని నింపుతుందని శాసనసభ్యులు గద్దె రామ్మో హన్ పేర్కొన్నారు. నారా లోకేష్ పాదయాత్ర 200 రోజులకు చేరిన సందర్భంగా కృష్ణలంక 22వ డివిజన్ రామయ్య మెస్ వద్ద నుంచి 20వ డివిజన్ ఎం. హెరీటల్ సెంటర్ వరకు గల ఫీడర్ రోడ్డులో గద్దె రామ్మోహన్ నేతృత్వంలో నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావ పాదయాత్ర పెద్ద ఎత్తున జరిగింది. నారా లోకేష్ పాదయాత్ర రాయలసీమలో ఒక్క అడుగుతో ప్రారంభమై వేలాది అడుగులుగా మారి నేడు గోదావరి జిల్లాకు చేరుకుందున్నారు. రానున్న రోజుల్లో యువగళం పాదయాత్ర లక్షలాది అడుగులకు చేరబోతుందని, యువగళం పాదయాత్ర తెదేపా శ్రేణుల్లో, యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా నారా లోకేష్ యువత ను చైతన్యం చేస్తున్నారని, దాంతో వైకాపా నాయకుల కు వెన్నులో వణుకు మొదలైందన్నారు. యువత భవిష్యత్తు బాగుపడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాల న్నా, అమరావతి రాజధానిగా ముందుకు సాగాలన్నా ఏకైక మార్గం రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారానే సాధ్యమన్నారు.

## యువగళంతో టీడీపీ ప్రభంజనం సృష్టిస్తుంది

- కోవెలమూడి రవీంద్ర



గుంటూరు (చైతన్యరథం): యువగళంతో టీడీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా వాటిని అధిగమించి యునేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోందని గుంటూరు పశ్చిమ నియోజకర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. గురువారం స్థానిక సాయిబాబా రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. యువగళం పాదయాత్రలో లోకేష్ అడిగిన ప్రశ్నలకు బదులు ఇవ్వలేని ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా ప్రజల మధ్యలోనే ప్రభుత్వంపై పోరాటం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో, సాగునీటి ప్రాజెక్టులు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కొరకు స్పష్టమైన ప్రణాళికలు కలిగిన తెలుగుదేశం పార్టీని మరింత బలపరుస్తూ జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితుల ను ప్రజలకు లోకేష్ వివరించారని అన్నారు. భవిష్యత్తు తరానికి నారా లోకేష్ మంచి నాయకత్వం అందించ గలరని కొనియాడారు. ఎన్నికలు రాగానే ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు జెండా ఎగురవేస్తారని తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలు మెచ్చే పాలన అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## వైసీపీకి వెన్నులో వణుకు పుట్టిస్తున్న లోకేష్ పాదయాత్ర

- మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



శృంగవరపుకోట (చైతన్యరథం): యువగళం పాదయాత్ర 200 కి.మీ. పూర్తి చేసుకున్న సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సంఘీభావ పాదయాత్ర చేపట్టారు.అడుగడుగునా మహిళలు హారతులిస్తూ, పూలవర్షం కోళ్ల అభిమానులు కురిపించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాద యాత్ర దిగ్విజయంగా 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రోడ్డుకి ఇరువైపులా వందలాది టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుతో భారీ స్థాయిలో డీజే, బాణాసంచాలతో యువగళంకు సంఘీభావ పాదయాత్రను చేపట్టారు. యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకులకు రాత్రిపగలూ తేడాతెలియకుండా వెన్నులో వణుకు పుట్టిస్తున్నాడు. 200 రోజులు అంటే సగానికే వైసీపీ నాయకులకు ముచ్చెమటలు పడుతుంటే, యువగళం పూర్తయ్యేసరికి ఫ్యాన్ రెక్కలు విరిగి తుడిచిపెట్టుకుపోతుందని ఆమె అన్నారు. సైకో ముఖ్యమంత్రి ఆడించే ఆట...పాడించే పాట అన్నట్టు ఉంది రాష్ట్ర పాలనా వ్యవస్థ తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని 2024లో బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని ఆమె అన్నారు.

## లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

- నూకసాని బాలాజీ



కొండేపి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులకు ప్రధాన ఘట్టా నికి చేరుకోనున్న సందర్భంగా, కొండేపి నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో జరుగుమల్లి మండలం వావిలేటిపాడు అడ్డరోడ్డు నుండి జరుగుమల్లి మండల కేంద్రంలోని ఉల్లేరమ్మ తల్లి ఆలయం వరకు సంఘీ భావ యాత్రను చేపట్టారు. ఈ సంఘీభావ యాత్రలో ముఖ్య అతిధులుగా జిల్లా పార్టీ అధ్యక్షుడుడా.నూకసాని బాలాజీ పాల్గొన్నారు. కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, కొండేపి నియోజకవర్గం లోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ మండల పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని రంగాల మద్దతు కూడగట్టుకున్న యువనేత లోకేష్

- మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



అమలాపురం (చైతన్యరథం): అన్ని రంగాల ప్రజలను కలుసుకుంటూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ 200 రోజులు పూర్తి చేసుకోవడం జరిగిందని, సుమారు దాదాపు ఎప్పటి వరకు 2700 కి.మీ నారా లోకేష్ పాదయాత్ర చేశారని అమలాపురం అసెంబ్లీ నియోజవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి ముఖ్యఅతిదులుగా నారా లోకేష్ పాద యాత్ర సంఘీభావంగా అమలాపురం నియోజక వర్గం లోని అల్లవరం టీడీపీ కార్యాలయం నుండి యువగళం పాదయాత్ర చేపట్టారు. అనంతరం మీడియాతో ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో యువగళం పాదయాత్ర ప్రారంభమై 200 రోజులు పూర్తి అవ్వడం శుభసూచికమని, నారా లోకేష్ రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రజలను కలుసుకుంటూ వారి కష్ట సుఖాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న విధానం రాష్ట్రంలోని ప్రజలందరినీ ఆకర్షించిందని,వివిధ రంగలలోని వివిధ వృత్తులలో ఉన్న డాక్టర్లను, లాయర్ల ను, చేతివృత్తులను, కళాకారులను, మహిళలను, విద్యార్థులను, అన్ని రంగాల ప్రజల మద్దతు కూడ గట్టు కుంటూ యువనేత లీడర్ గా సక్సెస్ అయ్యారని, దానికి నిదర్శనమే నారా లోకేష్ పాదయాత్ర వస్తున్న అదరణ చూసి ప్రతిపక్ష నాయకులు వర్వలేక పోతున్నారని తెలిపారు.

## దశ..దిశ నిర్దేశించే శక్తిగా ఎదిగిన లోకేష్

- 200 రోజుల వేడుకల్లో టీడీపీ నేతలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : ఈ ఏడాది జనవరి 27న ప్రారంభమైన యువగళం పాదయాత్రకు ప్రభుత్వం సృష్టించిన ఎన్నో ఆటంకాలను ఎదుర్కొంటూ..ప్రజల ఆశీర్వాదాలతో 200వ రోజుకు చేరుకుందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం టీడీపీ నేతల ఆధ్వర్యంలో సంబరంగా వేడుకలు జరిగాయి. స్థానిక 15వ డివిజన్ రెల్లిపేటలోని వాంబే గృహాల వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై టీడీపీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 200 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.కుప్పం నుంచి పాదయాత్ర ప్రారంభ మవగా.. ఇప్పటి వరకు 77 నియోజకవర్గాల్లో 2710 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగిందన్నారు. మొత్తం 185 మండలాలు, మున్సిపాలిటీలు, 1675 గ్రామాల మీదుగా లోకేశ్ పాదయాత్ర చేశారని వివరించారు. యువగళం ద్వారా 64 బహిరంగ సభలు, 132 ముఖాముఖి సమావేశాలు, 8 రచ్చ బండ, 10 ప్రత్యేక కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొన్నార న్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల సమస్యలపై యువగళం పేరుతో నారా లోకేశ్ పోరాడారని స్పష్టం చేశారు.

## రాబోతోంది తెలుగుదేశం ప్రభంజనం.. యువగళానికి జనహారతులే సాక్ష్యం

- ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): లోకేష్ ఒక్క అడుగే.. ఉత్తుంగ తరంగమైందని.. మార్పు కోసం మొదలైన ప్రజా యాత్ర జనసంద్రం అవుతూ దిగ్విజయంగా సాగుతోందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నిన్నటి కంటే ఈ రోజు.. ఈ రోజు కంటే రేపు.. బావుండాలి అని రాష్ట్రం, రాష్ట్ర భవిష్యత్ కోసం కలలు గన్న దార్శనికుడు చంద్రబాబు బాటలో సాగుతున్న యువనేత జన చైతన్యయాత్ర 200 రోజులు పూర్తి చేసుకోవడం సంతోషకరమని ప్రత్తిపాటి తెలిపారు. వారసుడి నుంచి ప్రజాకర్షకనేతగా, భయం వైపు నుంచి భవిష్యత్తుపై భరోసా దిశగా.. అవహేళనల నుంచి అద్భుతం అనిపించు కునేలా లోకేష్ చేశారని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో జరిగిన పాదయాత్రలన్నీ ఒక ఎత్తయితే.. లోకేష్ యువగళం పాదయాత్ర మరో ఎత్తని.. అడుగుపెట్టిన ప్రతిచోటా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలతో మమేకమై ఆయా వర్గాల సమస్యలపై యువగళాన్ని మార్మోగిస్తున్నారని తెలిపారు. లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భం గా చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్తిపాటి సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. యడ్లపాడు మండలం సంగం గోపాలపురం నుంచి చెంఘీజ్‌ఖాన్‌పేట ఇస్కాన్ ఆలయం వరకు పాదయాత్ర సాగింది. భారీగా హాజరైన జనసందోహం మధ్య ప్రత్తిపాటి ఉత్సాహంగా నడిచారు. చెంఘీజ్ ఖాన్‌పేట వద్ద ఇస్కాన్ ఆలయం వద్ద ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. కుప్పం నుంచి శ్రీకాకుళం వరకు 400 రోజుల పాటు... 4000 వేల మీటర్ల మేర తలపెట్టిన మహాసంకల్పంలో సరిగ్గా ప్రథమార్థం పూర్తి చేసుకుందని.. రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఎవరు కనని... వినని రీతిలో సాగుతున్న ఈ పవిత్రయజ్ఞ సంకల్పం.. రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకు చరమగీతం పాడనుందని అన్నారు. ఈ అరాచకపాలనలో భీతిల్లిన కోట్లాదిమంది ప్రజలకు నేనున్నా అని ఒక భరోసా ఇవ్వడమే లక్ష్యంగా వారి కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ... రేపటి మీద ఆశలు కల్పిస్తూ లోకేష్ ముందుకు సాగిపోతున్నారని ప్రత్తిపాటి వెల్లడించారు.

## యువనేతకు మద్దతుగా సంఘీభావ యాత్ర

- మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందం



ఆత్రేయపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు చేరుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కొత్తపేట నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందం ఆధ్వర్యంలో ఆత్రేయపురం మండలంలో యువనేత నారా లోకేష్‌కి మద్దతుగా సంఘీభావ యాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజమండ్రి మాజీ డిప్యూటీ మేయర్ మరియు టీడీపీ కొత్తపేట నియోజకవర్గం పరిశీలుకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు. వారితో పాటు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్స్ మరియు టీడీపీ పార్టీ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావం

## రాష్ట్రాన్ని నిప్పులగుండంలోకి నెట్టిన జగన్

- యువగళానికి దేవినేని ఉమా సంఘీభావ ర్యాలీ



మైలవరం (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాద యాత్ర దిగ్విజయంగా ముందుకుసాగుతోన్న సందర్భం గా మైలవరంలో టీడీపీ నేతలు కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. యువగళం 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీలో మూడు కిలోమీటర్ల సంఘీభావ పాద యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. ప్రభుత్వం సృష్టించిన ఎన్నో అటంకాలను ఎదుర్కుంటూ.. ప్రజల ఆశీర్వాదాలతో నేటికి 200వ రోజుకు చేరుకుందన్నారు. యువగళం ప్రజాగళమైందని, 64 బహిరంగసభలు, 132 ముఖాముఖి సమావేశాలు, 8 రచ్చబండ, 10 ప్రత్యేక కార్యక్రమాల్లో యువనేత పాల్గొన్నారని అన్నారు. ఇప్పటి వరకు 77 నియోజకవర్గాల్లో 2710 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. మొత్తం 185 మండలాలు, మున్సిపాలిటీలు, 1675 గ్రామాల మీదుగా లోకేశ్ పాదయాత్ర చేశారు. రోజుకు సగటున 13.5కి.మీ మేర పాదయాత్ర కొనసాగుతోందన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని నిప్పులగుండంలోకి నెట్టారని, రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా ప్రకృతి వనరులు దోపిడీ చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు. పట్టిసీమ దండగ అని ప్రచారం చేసిన వైసీపీ నేతలకు ఇప్పుడు అదే దిక్కయిందన్నారు. పంపులు పీకుతామని హేళనగా మాట్లాడిన నోళ్లు ఇప్పుడెందుకు తెరుచుకోవడం లేదో చెప్పాలన్నారు. వైసీపీ నిరంకుశపాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు.

## యువగళం పాదయాత్రతో వైసీపీ నేతల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు

- బొల్లాపల్లి మండలంలో యువగళం సంఘీభావ యాత్ర పాల్గొన్న జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): త్రాగు, సాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వం పల్నాడు ప్రాంత ప్రజలను మోసం చేసిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. యువగళం లోకేష్ పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జీవి అంజనేయులు అధ్వర్యంలో గురువారం యువగళం సంఘీభావ పాదయాత్ర బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం నుండి ప్రారంభమై మండల కేంద్రం బొల్లాపల్లి వరకు కొనసాగింది. పాదయాత్రలో ఆయా గ్రామాల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జీవి అంజనేయులు మాట్లాడుతూ 2710 కిలోమీటర్లు 200 రోజులు దిగ్విజయంగా నారా లోకేష్ యువగళం పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని... కుప్పం నియోజకవర్గం నుండి ప్రారంభమైన లోకేష్ పాదయాత్ర 77 నియోజకవర్గాల్లోని పూర్తిచేసుకుందన్నారు. యువగళం పాదయాత్ర ప్రజాగళంగా మారిందన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి సీఎం జగన్మోహన్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ఎన్నికలకు ముందు పల్నాడు, వినుకొండ నియోజకవర్గ ప్రజలకు చేసిన వాగ్దానాలను సీఎం, ఇక్కడ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మరిచారని అన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన పాలకులు సహజ వనరులను దోచుకుంటున్నారని, మట్టి, ఇసుక, ప్రభుత్వ భూముల కబ్జాలు చేస్తూ వందల కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారని వనున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## యువగళం పాదయాత్ర రాష్ట్ర భవిష్యత్తును తెలియజేస్తుంది

- మంత్రాలయం నియోజకవర్గం తెదేపా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి



మంత్రాలయం (చైతన్యరథం) : యువగళం పాదయాత్ర నేడు 200 రోజు అయిన సందర్భంగా పాదయాత్ర చేసుకున్న సందర్భంగా ఇక రాష్ట్ర భవిష్యత్ ఎలా ఉండబోతుందో తెలుస్తుందని మంత్రాల యం నియోజకవర్గం తెదేపా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో మంత్రాలయం నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరవేస్తామని, రాష్ట్రంలో యువనేత నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర రాష్ట్ర భవిష్యత్తు తెలియజేస్తుందని ఆయన అన్నారు. నారా లోకేష్ చేస్తున్న యువగళం పాద యాత్ర నేడు 200 రోజులోకి అడుగు పెట్టిన సందర్భం గా వారి కి మద్దతు గా కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్ అధ్యక్షతన కోసిగి మండలం పులికను ప్రాజెక్టు నుండి కోసిగి శ్రీ యల్లమ్మ దేవి ఆలయం వరకు నాలుగు మండలాలు అన్ని గ్రామాలు నాయకులు, కార్యకర్తలు తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో యువగళం సంఘీభావ పాదయాత్ర

- 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర సాహస యాత్రగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నియోజకవర్గ సమన్వయ కర్త నందం అబద్దయ్య పేర్కొన్నారు. యువగళం పాదయత్ర 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామం నుంచి యర్రబాలెం రామాలయం సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. నవులూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, తీన్మార్ దరువుల మధ్య పాదయాత్ర కొనసాగింది. మిగిలిన పాదయాత్ర కూడా విజయవంతంగా కొనసాగాలని యర్రబాలెం శ్రీ భద్రావతి సమేత భావ ఋషి ఆలయం, రామాలయంలో పూజలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలుగు మహిళలు నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తున్న యువగళం పాదయాత్ర

- ఆదోనిలో టీడీపీ నేతల సంఘీభావ యాత్ర



ఆదోని (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తున్న యువగళం పాదయాత్ర ఎన్నో అవరోధాలు, అడ్డంకులు దాటుకుని ద్విగ్విజయంగా కొనసాగుతోందని, 200 రోజులు, 2700 కిలోమీటర్లు పూర్తైన సందర్భంగా యువగళం పాదయాత్రకు నియోజకవర్గ టీడీపీ మీనాక్షి నాయకుడు ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ నగర్ నుంచి ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వరకు కొనసాగింది. మూడు కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడుతూ ముందుకు సాగుతున్న యువగళం

- కనిగిరిలో ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ



కనిగిరి (చైతన్యరథం): జనగళమే యువగళమై అప్రతిహితంగా సాగుతున్న యువగళం సారథి లోకేష్ పాదయాత్ర రికార్డులు బ్రేక్ చేస్తూ సాగుతోందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనర సింహారెడ్డి అన్నారు. ఈ యువగళం పాద యాత్ర 200 రోజులు అయిన సందర్భంగా గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ నుంచి టిడ్కో గృహాల సముదాయం వరకు 4 కి.మీలు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. యువగళం జండాలు చేతబట్టి టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. లోకేష్ చేపట్టిన పాద యాత్రకు మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పడుతూ అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలు చెప్పే సమస్యలు వింటూ వారికి నేనున్నా అనే భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న లోకేష్... అధికార పార్టీ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడుతున్నారని అన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని మనందరి ప్రభుత్వం వచ్చాక టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందజేసి పేదలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటామని ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు.

## యువగళం 200 రోజుల పాదయాత్రకు సంఘీభావం

- మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



పాణ్యం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో గౌరు దంపతుల స్వగృహం మాధవి నగర్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ సర్కిల్ వరకు సంఘీభావంగా పాణ్యం నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి, పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా పాల్గొన్నారు.

## అడుగడుగునా ఆటంకాలను ఎదుర్కొంటూ సాగుతున్న పాదయాత్ర

- మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు అడుగడుగునా ఎదురవుతున్న ఆటంకాలను అధిగమిస్తూ సాగుతున్న యువగళానికి 200 రోజులు పూర్తిచేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే అర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, వేలాది మంది కార్యకర్తలు, పార్టీ అభిమానులు, అశేష జనవాహిని నడుమ సాగిన యువగళం సంఘీభావ పాదయాత్ర కొనసాగిందన్నారు. పసుపు మయంగా మారిన గాలివీడు పుర వీధులు. గాలివీడు మండలంలోని పక్కి రెడ్డి గారి పల్లె గాలివీటమ్మ ఆలయం వద్ద నుండి బస్టాండ్, నాలుగు రోడ్ల కూడలి మీదుగా అర్ ఆర్ జూనియర్ కాలేజీ వరకు సాగిన సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. నాయకులు, కార్యకర్తలు, మహిళాభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ విజయంతోనే సమస్యలకు పరిష్కారం

- పెంకే శ్రీనివాస్ బాబా, వాసిరెడ్డి ఏసుదాసు



కాకినాడ (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకుడై ప్రజా సేవకుడై ముందుకు సాగుతున్నారని కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. లోకేష్ యువగళం 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని సర్పవరం జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఏపీఎస్పీ దుర్గమ్మ గుడి వరకు శ్రీనివాస బాబా ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్ రెడ్డి ప్రభుత్వం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా నిలుస్తూ పార్టీ పరంగా వారికి భరోసా ఇస్తున్నారని అన్నారు. రేపు అధికారంలోకి వస్తే ఏం చేస్తామో అనే హామీ ఇస్తూ లోకేష్ బాబు ముందుకు సాగుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో 77 నియోజకవర్గాల్లో లోకేష్ యువగళం పాదయాత్ర పూర్తయిందని.. పాదయాత్ర పూర్తి అయితే వైసీపీ దుకాణం బంద్ అవుతుందని వ్యాఖ్యలు చేశారు.

## ఏపీలో ప్రభంజనం సృష్టించిన లోకేష్ పాదయాత్ర

- మాజీ ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం) : లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర ఏపిలో ప్రభంజనం సృష్టిస్తూ ఎన్ని అవరోధాలు ఎదురైనా అన్నింటిని దాటుకొని ద్విగ్విజయంగా నిర్విరామంగా కొనసాగుతున్న యువగళం పాదయాత్రకు ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి సంఘీభావం తెలిపారు. లోకేష్ 200 రోజులు, 2700 కిలోమీటర్లు పూర్తైన సందర్భంగా యువగళం పాదయాత్రకు సంఘీభావంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల మండల హెడ్ క్వాటర్ లోని గోనెగండ్ల గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి గాజులదిన్నె ప్రాజెక్టు వరకు 3 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు , మహిళానేతలు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు సంఘీభావంగా సంబరాలు

### సైకో పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

- మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో అసమర్థుడు జగన్‌రెడ్డి పాలనలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. పేద, మధ్యతరగతి ప్రజలు సుఖంగా జీవనం సాగించే పరిస్థితి లేదని, వారి సమస్యల్ని పాదయాత్రలో తెలుసుకుని ప్రజలకు అండగా ఉండటానికి లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. ఈ పాదయాత్రతో జగన్‌రెడ్డి అధికారంపోయి జైలుకు వెళ్తాడని, వైసీపీ భూస్థాపితం అవుతుందన్నారు.

సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సంద ర్భంగా యువగళం పాదయాత్ర సంఘీభావంగా పట్టణంలో మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

### సాగనిస్తే పాదయాత్ర... లేకుంటే దండయాత్ర

- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి




గిద్దలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో 200 రోజులు పూర్తి చేసుకున్న యువగళం పాదయాత్రకు మద్దతుగా ముత్తుముల ఆధ్వర్యంలో గిద్దలూరులో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భం గా వారికీ మద్దతుగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి క్లబ్ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతూ చేపట్టిన యువగళం పాదయాత్ర కొనసాగుతుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గుండెల్లో రైళ్లు పరిగెడు తున్నా యని, అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తూ వచ్చిందని యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి అయ్యే సరికే ఈ ప్రభుత్వం పని అయ్యిపోయిం దని, యువగళం పూర్తి అయ్యే సమయానికి వైసీపీ పాలకులు ఇంటికి పోవటం ఖాయమని, ప్రజాస్వామ్య బద్ధంగా సాగే యువగళాన్ని సాగనిస్తే పాదయాత్ర అని లేకుంటే దండయాత్ర అని హెచ్చరించారు. రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని, తెలుగుదేశం శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ, రేపటి నుండి ప్రారంభం కానున్న బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

### లోకేష్ పాదయాత్రకు తోట్లవల్లూరులో సంఘీభావం

- టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం) : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రైతులపై ప్రేమ లేదని.. జగన్ రైతు వ్యతిరేకిగా చరిత్రలో నిలిచిపోతారని టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తోట్ల వల్లూరు మండలంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. వైసీపీ పని అయిపోయిందని, రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. పాదయాత్రలో సామాన్య ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వారికి భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారని, పాదయాత్ర కు వైసీపీ ప్రభుత్వం అనేక ఆటంకాలు సృష్టించినప్ప టికీ అన్నింటినీ అధిగమించి ఈ ప్రభుత్వానికి సింహస్వప్నంలా మారాడని, రాష్ట్ర రాజకీయాలలో లోకేష్ యుగం మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు ఐదు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, మండల నాయకులు నేక్కలపూడి మురళి తదితరులు పాల్గొన్నారు.

### యువగళం సంఘీభావ ర్యాలీ

- పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసు కుంటున్న సందర్భంగా విజయనగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కోట జంక్షన్ వద్ద నుండి బయలుదేరి పైడితల్లి అమ్మవారి కోవెల, గంట స్తంభం జంక్షన్, కన్యకాపరమేశ్వరి అమ్మవారి కోవెల మీదుగా స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ జంక్షన్ వరకు సంఘీభావ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు పాల్గొన్నారు, మరియు నియోజకవర్గం లో నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### సంఘీభావ యాత్ర ప్రారంభం

- ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



రేపల్లె (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ యువ సారధి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాద యాత్ర ప్రారంభమై నేడు 200 రోజులు పూర్తయిన సందర్భంగా నగరం మండలం మంత్రిపాలెం నుంచి సజ్జావారిపాలెం వరకు 3.5 కి.మీ.చేయు సంఘీభావ పాదయాత్రలో భాగంగా మంత్రిపాలెంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్,మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, పరిశీలకులు తురక వీరాస్వామి,మద్రాసు సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు,మాజీ ఎంపిపి విచారపు వీరయ్య, మాజీ జెడ్పీటీసీ మేక వెంకట శివ రామకృష్ణ, సర్పంచ్ మల్లంపాటి ప్రమీల,క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు,బూత్ కన్వీనర్లు,మహిళలు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అడుగడుగునా అనగాని కి మహిళ లు హారతిలిచ్చి సంఘీభావ యాత్రకు మద్దతిచ్చారు.

### ఒక్క ఛాన్సు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రజలు విలవిల లాడుతున్నారు

- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపాటు



మచిలీపట్నం (చైతన్యరథం): జగన్‌రెడ్డి విధ్వంస పాలనకు లోకేష్ చేపట్టిన యువగళమే చరమగీతం పాడనుందని మాజీమంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యా నించారు. యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు ఆధ్వర్యంలో మచిలీపట్నం 28 డివిజన్ అమృతపురం నుండి ఐదు కిలోమీటర్ల మేర యువగళం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.... నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2023 జనవరి 27న ప్రారంభమై నేటితో 200 రోజులు పూర్తి చేసుకుని, దాదాపు 77 నియోజకవర్గాల గుండా 2,710 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను లోకేష్ వెలుగులోకి తీసుకొస్తున్నారని, దీంతో వైసీపీ నేతల ఫ్యాంట్లు తడిచిపోతున్నాయన్నారు. దొంగల పార్టీ వైసీపీ పాలన అంతా దోపిడీ మయమైందని, ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నిలువునా దోచేశారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. అడ్డగోలు పరిపాలన చేస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ప్రేమించలేని జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజల పట్ల కనికరంతో ఎలా ఉంటారని ప్రశ్నించారు. సొంత బాబాయి చావుకి కారకులై గొడ్డలివేటును గుండెపోటుగా చిత్రీకరించిన ఘనుడు మన రాష్ట్ర సీఎం అని ధ్వజమెత్తారు. అన్న వదిలిన బాణం అని చెప్పుకున్న చెల్లెలు షర్మిలను గాలికి వదిలేసారని, తల్లి విజయమ్మ ఎక్కడో తలదాచుకోవాల్సి వచ్చిన పరిస్థితిని ప్రజలు చూస్తున్నారన్నారు. ఇలాంటి నాయకుడు ప్రజలను ఏమాత్రం సక్రమంగా పాలించలేడన్న విషయం ప్రజలకు తెలిసిపోయిందన్నారు. అందుకనే జనమంతా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని, నారా చంద్రబాబునాయుడిని మరోసారి ముఖ్యమంత్రి గా చేసి రాష్ట్రానికి పట్టిన శనిని వదిలించాలని చూస్తున్నారన్నారు. లోకేష్ యువగళంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతుల ద్వారా మినీ మేనిఫెస్టో తయారుచేసి మహానాడులో ప్రకటించారని దానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ఓటమి భయంతో ఉన్న ఆ పార్టీ నాయకులు ఎన్నికల్లో గెలిచేందుకు దొంగ ఓట్లు సృష్టిం చి, తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్న రని అన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు.

### ప్రభంజనం సృష్టిస్తున్న యువగళం పాదయాత్రకు సంఘీభావం

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె (చైతన్యరథం): యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిశీలకులు బాజీ చౌదరి ,టీడీపీ నాయకులతో కలిసి, కోయిలకుంట్ల పట్టణం లోని టీడీపీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా పాండురంగ స్వామి దేవాలయం వరకు పాదయాత్ర దాదాపు 2 కిలోమీటర్లు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలియ జేశారు. జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తూ ఎన్ని అవరోధాలు, అడ్డంకులు ఎదురైనా వాటన్నింటినీ దాటుకొని దిగ్విజయంగా నిర్విరామంగా కొనసాగుతున్న యువగళం పాదయాత్ర 200 రోజులు, 2700 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి పాండురంగ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ తెలుగుదేశం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో యువగళం పాదయాత్ర 200 రోజు కేకు కట్ చేసి నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

### యువగళం కు అపూర్వ స్పందన

- నియోజకవర్గ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ




బాపట్ల (చైతన్యరథం): రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించడమే లక్ష్యంగా జన ప్రభంజనంతో సాగుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద నుండి నిర్వహించిన సంఘీభావ పాదయాత్రలో ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశీస్సులు, ఆ భగవంతుని దీవెనలతో యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని, లోకేష్ అనుకున్న లక్ష్యం నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాను అని నరేంద్ర వర్మ తెలిపారు. ఈ అరాచక వైసీపీ ప్రభుత్వం లోకేశ్ పాదయాత్ర ను అడ్డుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేసింది.కానీ కసి, మొండి పట్టుదలతో వాటన్నింటినీ దాటుకుని పాదయాత్ర కొనసాగిస్తున్నారు. యువగళం పాదయాత్ర కు ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందన చూసి వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు మొదలైందన్నారు.

# యువగళం పేరు చెబితే వైసీపీలో వణుకు పుడుతోంది



- లోకేష్ 200రోజుల పాదయాత్ర చరిత్ర సృష్టించింది
- సంఘీభావ పాదయాత్రలో మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): యువగళం పేరు చెబితేనే వైసీపీ నాయకుల వెన్నులో వణుకు పుడుతోందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వందల రోజులు పూర్తైన సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, పోతలయ్య స్వామి దేవస్థానం, పెద్దమ్మ దేవస్థానం, రామాలయం, బీరప్పస్వామి దేవస్థానం, నాగబావి ముత్యాలమ్మ దేవస్థానం, కొల్లాపురమ్మ దేవస్థానాలలో పూజలు నిర్వహిస్తూ, శివాలయం వరకు రెండు కిలోమీటర్ల మేర సాగింది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని సునీత కోరుకున్నారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నారా లోకేష్ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు.

**గాయత్రి డైరీ యాజమాన్యాన్ని 6కోట్లు డిమాండ్ చేసింది నిజం కాదా .. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులకు సునీత ప్రశ్న**

రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోదరుల దౌర్జన్యాలకు హద్దే లేకుండా పోయిందని ఈ సందర్భంగా సునీత ధ్వజమెత్తారు. గాయత్రి డైరీ వారితో ఎమ్మెల్యే సోదరులు ఆరు కోట్లు డిమాండ్ చేశారని విమర్శలు చేశారు. రాప్తాడు సమీపంలో ఏపీఐఐసీ ద్వారా ఇదే ప్రభుత్వంలో మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో గాయత్రి డైరీ కోసం 10ఎకరాలు రైతుల నుంచి సేకరించారన్నారు. అయితే ఇప్పటి వరకు దానికి పరిహారం ఇవ్వలేదన్నారు.

రైతులు ఒరిజనల్ డాక్యుమెంట్లు ఇవ్వలేదని.. ఏవేవో కారణాలు చెబుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇటు గాయత్రి డైరీ వారి నుంచి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి 6కోట్లు డిమాండ్ చేశారని.. వారు 2కోట్లు ఇచ్చినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. కానీ ఇప్పుడు భూమి చదును చేస్తుంటే ఎమ్మెల్యే సోదరులు రాజారెడ్డి, చందులకు కూడా చెరో రెండు కోట్లు ఇవ్వాలంటూ వారిని అడ్డుకున్నారన్నారు. 4కోట్లు ఇస్తే కానీ పనులు చేయనివ్వమని బెదిరించారన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి చెప్పినా ప్రయోజనం లేదన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే అభివృద్ధికి అడ్డుకొని తన స్వార్థ స్వలాభం కోసం తన సామాజిక వర్గాన్ని కూడా లెక్కచేయకుండా ధనార్జనే ధ్యేయంగా దందాలు చేస్తున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఒక వైసీపీ నాయకుడు ప్రజలు నడిచే మెయిన్ రోడ్డును కూడా కబ్జా చేసి ఇళ్లు నిర్మించుకుంటున్నారంటే వీరి దౌర్జన్యాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ వైసీపీ నాయకుల దౌర్జన్యాలు ఇక ఎన్నో రోజులు సాగవని.. వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని ఎవరూ భయపడవద్దన్నారు.

## మహాశక్తి పథకాలతో మహిళలకు ఆర్థిక ప్రయోజనం

- పెనుకొండలో బికే. పార్థసారథి సతీమణి కమలమ్మ ప్రచారం



పెనుకొండ (చైతన్యరథం): టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకాలతో ద్వారా మహిళలకు ఎంతో ఆర్థిక స్వేచ్ఛను కల్పిస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బికే.పార్థసారథి సతీమణి కమలమ్మ వ్యాఖ్యానించారు. మహాశక్తి చైతన్యయాత్రలో భాగంగా గురువారం గోరంట్ల మండలం, మండలపల్లి గ్రామ పంచాయితీ, మండలపల్లి గ్రామంలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ -మహాశక్తి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మహాశక్తి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు లీలావతి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ప్రభావతమ్మ, రాష్ట్ర డ్వాక్రా, అంగన్వాడీ సాధికార ఉపాధ్యక్షురాలు నాగమణి, చంద్రకాంతమ్మ , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గంగులయ్య కుటుంబానికి ఆర్థికసాయం చేసిన పుట్టా సుధాకర్ యాదవ్



దువ్వూరు (చైతన్యరథం): మండలం నేలటూరు మాదిగ వాడ గ్రామానికి చెందిన చిన్న మూగోల గంగులయ్య ఇటీవల దారుణ హత్యకు గురికాగా ఇవాళ వారి ఇంటికి వెళ్లి మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించారు. కేసు వివరాల కోసం ఫోన్‌లో జిల్లా ఎస్పీతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. ఈ హత్యకు కారణమయిన వారిని వీలయినంత త్వరగా గుర్తించి, వారికి శిక్ష పడేలా తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీని ఆయన కోరారు. అనంతరం ఆ కుటుంబానికి 20,000/- రూపాయలు మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట మండల కన్వీనర్, గ్రామ సర్పంచ్ ముఖ్య నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో లోకేష్ విసిరే సెల్ఫీ ఛాలెంజ్‌లకు వైసీపీ నేతల దగ్గర సమాధానం లేదు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): రేపటి తరం భవిష్యత్తు భరోసాగా యువగళం పాదయాత్రతో తొలి అడుగు వేసిన నారా లోకేష్ 200రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం చేసిన అభివృద్ధి, వైసీపీ దోచేసిన వనరులు సెల్ఫీ ఛాలెంజ్ తో రాష్ట్ర ప్రజలకు వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆగిపోయిన అభివృద్ధిని కళ్ళ ముందు ఉంచారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ అన్నారు. గన్నె ప్రసాద్ మాట్లాడుతూ..నాలుగేళ్ల జగన్ రెడ్డి పాలనలో అరాచకం, అప్పులు, అసమర్థత, తన ఆస్తులను పెంచుకోవడం తప్ప ఏముందని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నేతల బెదిరింపులు భరించలేక ఉపాధినిచ్చే ఎన్నో కంపెనీలు ప్రక్క రాష్ట్రాలకు పారిపోయాయి, రాష్ట్రానికి ఆధారంగా నిలిచే రాజధాని అమరావతిని, పోలవరాన్ని జగన్ రెడ్డి నిలిపేశారన్నారు. ఆదాయం లేని రాష్ట్రంగా తయారు చేసి, ప్రజల జేబులే ఆదాయ మార్గాలుగా అధిక పన్నుల భారంగా మార్చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల పై ప్రశ్నిస్తించే ప్రతిపక్షాల పై దాడులు చేయడం, అక్రమకేసులు పెట్టడం వైసీపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, అరాచక శక్తుల వలన ఆడపిల్లకు రక్షణ కొరవడిన రాక్షస రాజ్యంగా ఆంధ్రప్రదేశ్ మారిందన్నారు. లోకేష్ పాదయాత్రలో అన్ని వర్గాల నుంచి వస్తున్న సమస్యలు వింటూ రేపటి యువత భవిష్యత్తు కోసం, రైతు తోడుగా, ఆడపడుచులకు అండగా, బడుగు, బలహీన, దళిత, గిరిజన, ముస్లిం వర్గాలకు భరోసాగా హామీలు ఇచ్చి యువగళం అంటే ప్రజా గళమని మార్చి తనని తాను ప్రజా నాయకుడిగా నారా లోకేష్ ఆవిష్కరించుకున్నారని ఆయన అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబునాయకత్వంలో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆనందం వ్యక్తం చేశారు.



యర్రగొండపాలెం పట్టణం లోని వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం మరియు మండల, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, యర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ , ఐదు మండల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో యువగళం 200 రోజులు పూర్తి చేసుకున్న తరుణంలో టీడీపీ నాయకులు ఎమ్.ఎస్ బేగ్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.




యువనాయకులు నారా లోకేష్ జనవరి 27వ తేదీన కుప్పం నుండి ప్రారంభించిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి టి.జి.భరత్ అద్వర్యంలో కర్నూలు నియోజకవర్గం పరిధి లోని జోహరాపురం కిమ్స్ హాస్పటల్ నుండి పాదయాత్ర ప్రారంభమై 3.కి.మీ. మేరకు కొనసాగింది. పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు హాజరు కావడం జరిగినది.

## నరసరావుపేటలో యువగళం సంఘీభావ పాదయాత్ర

- భారీగా పాల్గొన్న టీడీపీ నాయకులు,కార్యాకర్తలు,అభిమానులు



నరసరావుపేట (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సాహస యాత్రగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో గురువారం నరసరావుపేట పట్టణంలో పెద్దఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నుండి పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు.

పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, తీన్మార్ దరువుల మధ్య పాదయాత్ర కొనసాగింది. మిగిలిన పాదయాత్ర కూడా విజయవంతంగా కొనసాగాలని మల్లమ్మ సెంటర్ లోని వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలుగు మహిళలు టీడీపీ నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదానీ గ్రూప్‌పై జేపీసీతో నిగ్గు తేల్చండి

## - ఓసీసీఆర్‌పీ తాజా నివేదిక నేపథ్యంలో మోదీకి రాహుల్ డిమాండ్ -



**ముంబై :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురువారం మరోసారి అదానీ గ్రూప్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీలపై విరుచుకుపడ్డారు. అదానీ-మోదీ మధ్య సంబంధం ఏమిటని నిలదీశారు. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఓసీసీఆర్‌పీ) నివేదికను ప్రస్తావిస్తూ, అదానీ గ్రూప్ అక్రమాలపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) చేత సవివరమైన దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఇండియా (ఐ.ఎన్.డి.ఐ.ఎ.) కూటమి పక్షాల నేతలు గురు, శుక్రవారాల్లో ముంబైలో సమావేశమవుతున్నారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన గురువారం మాట్లాడుతూ, ఓసీసీఆర్పీ నివేదికను ప్రస్తావిస్తూ, అదానీ గ్రూప్ అక్రమాలపై సంయుక్త పార్లమెంటరీ సంఘం చేత సవివరమైన దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ సమస్యను లేవనెత్తినపుడు మోదీ అసౌకర్యంగా, ఆందోళనగా కనిపిస్తారని ఆరోపించారు. ఈ విషయాలు ఆయనకు చాలా సన్నిహితమైనవన్నారు. అదానీ-మోదీ మధ్య సంబంధాలేమిటని నిలదీశారు. మోదీతో అదానీ గ్రూప్‌నకు సంబంధాలు ఉన్నాయని ఓ పత్రికా కథనాన్ని ఆయన ప్రస్తావించారు.

ఈ సమస్యపై మోదీ ఎందుకు మౌనంగా ఉంటున్నార న్నారు. అదానీ గ్రూప్ తన షేర్లలో తానే రహస్యంగా పెట్టుబడులు పెట్టిందని ఓ పత్రిక రాసిన కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. ఏం జరుగుతోందో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టంగా వివరించడం చాలా ముఖ్యమన్నారు. అదానీ గ్రూప్ మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఇది ఎవరి సొమ్ము అని నిలదీశారు.

**తాజా ఆరోపణలు**

ఇద్దరు విదేశీ పెట్టుబడిదారుల ద్వారా అదానీ గ్రూప్ కంపెనీల్లో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఓసీసీఆర్‌పీ నివేదిక ఆరోపించింది. పారదర్శకత లేని మారిషస్ నిధుల ద్వారా అదానీ గ్రూప్ బహిరంగంగా ట్రేడ్ అవుతున్న స్టాక్స్‌లోకి పెట్టుబడులను తీసుకొస్తోందని, అదానీ కుటుంబ సభ్యుల వ్యాపార భాగస్వాముల అస్పష్టమైన ప్రమేయం దీనిలో ఉందని ఆరోపించింది.

**అదానీ గ్రూప్ స్పందన**

ఓసీసీఆర్‌పీ ఆరోపణలను అదానీ గ్రూప్ గురువారం తీవ్రంగా ఖండించింది. అమెరికా కుబేరుడు జార్జ్ సొరోస్ నిధులతో నడుస్తున్న సంస్థలు పాత పాటనే మళ్లీ పాడుతున్నాయని దుయ్యబట్టింది. ఇవన్నీ రీసైకిల్డ్ ఆరోపణలని వ్యాఖ్యానించింది. తెర మరుగున ఉన్న మదుపరులు ఈ ఆరోపణలు చేస్తున్నారని మండిపడింది. విలువ లేని హిండెన్‌బర్గ్ నివేదికనే పునరుద్ఘాటిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# చంద్రుడిపై చక్కర్లు కొడుతున్న రోవర్..!



**బెంగళూరు :** మూన్ మిషన్ చంద్రయాన్-3 కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అందిస్తున్నది. తాజాగా రోవర్ ప్రజ్ఞాన్ మూన్‌పై చక్కర్లు కొడుతున్న వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేసింది. చంద్రుడిపై వాక్ చేస్తున్న రోవర్ సురక్షిత మార్గాన్ని ఎంచుకుని ప్రయాణిస్తున్నది. ఈ క్రమంలో దాని ముందు గొయ్యి, రాళ్లు వంటివి ఉండటాన్ని గుర్తించినప్పుడు తిరిగి వెనక్కి మళ్లుతున్నది. ఇస్రో శాస్త్రవేత్తలు బెంగళూరులోని కమాండ్ సెంటర్ నుంచి రిమోట్‌గా రోవర్‌ను ఆపరేట్ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో చంద్రుడి ఉపరితలంపై రోవర్ చక్కర్లు కొట్టడాన్ని విక్రమ్ ల్యాండర్ వీడియో తీసింది. ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో ఇస్రో పోస్ట్ చేసింది. 'చందమామ పెరట్లో పిల్లవాడు (రోవర్) సరదాగా ఉల్లాసంగా ఆడుతుంటే అమ్మ (ల్యాండర్) ఆప్యాయంగా చూస్తున్నట్టుగా ఉంది కదా' అని కామెంట్ చేసింది. విక్రమ్‌లోని ల్యాండర్ ఇమేజ్ కెమెరా ద్వారా ఈ వీడియోను చిత్రీకరించినట్లు ఇస్రో పేర్కొంది. కాగా, చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా విక్రమ్ ల్యాండర్ ఆగస్ట్ 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్‌గా ల్యాండ్ అయ్యింది. దీంతో అక్కడ తొలిసారి అడుగుపెట్టిన దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. అనంతరం విక్రమ్ ల్యాండర్ నుంచి రోవర్ కిందకు దిగింది. చంద్రుడి ఉపరితలంపై మూన్ వాక్ చేస్తూ పరిశోధనలు చేస్తున్నది. చంద్రుడి దక్షిణ ధృవంపై సల్ఫర్ నిల్వలు ఉన్నట్లు రోవర్ ప్రజ్ఞాన్ నిర్ధారించింది. అలాగే విక్రమ్ ల్యాండర్‌ను ఫొటో కూడా తీసింది. దీనిని మిషన్ ఇమేజ్‌గా ఇస్రో అభివర్ణించింది. మరోవైపు వారం రోజుల్లో మూన్‌పై పరిశోధనలు ముగియనున్నాయి.

# రన్నింగ్ మెట్రో ట్రైన్‌లో ఫ్యాషన్ షో..





**- బిత్తరపోయిన ప్రయాణికులు..**

**నాగ్‌పూర్ :** మెట్రోలో ఎవరూ ఊహించని దృశ్యం కనిపించింది. ఇప్పటి వరకు మీరు సోషల్ మీడియాలో మెట్రోలో డిబేట్, ఫైట్, అశ్లీల వీడియోలను చూసి ఉంటారు. అయితే మీరు ఎప్పుడైనా మెట్రోలో ఫ్యాషన్ షో చూశారా? ఇది మహారాష్ట్రలోని నాగ్‌పూర్ మెట్రోలో కనిపించింది. ఇక్కడ కదులుతున్న రైలులో ఫ్యాషన్ షో జరగడంతో ప్రయాణికులు ఆశ్చర్యానికి గురయ్యారు. కాని అందాల ముద్దుగుమ్మలను చూస్తూ ఆశ్చర్యంతో ఆ దృశ్యాన్ని అలా చూస్తూ ఉండిపోయారు. కానీ, ఆ తర్వాత అందరూ మోడల్స్ కోసం చప్పట్లు కొట్టారు. ఈ ఫ్యాషన్ షోలో 2 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సు గల వారు పాల్గొనడం విశేషం. మోడల్స్ వేసుకునే డ్రెస్సులను ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్స్ విద్యార్థులు డిజైన్ చేశారు. నాగ్‌పూర్ మెట్రో సెలబ్రేషన్ ఆన్ వీల్స్ పేరుతో ఒక పథకాన్ని నడుపుతుంది. దీని కింద వివిధ సంస్థలు, సమూహాలు, వ్యక్తులు డబ్బు కలెక్ట్ చేస్తున్నారు. అలా వచ్చిన నగదుతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ఈ వైరల్ వీడియోను అనే ఖాతా ద్వారా ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. మొత్తానికి నాగ్‌పూర్‌లో కదిలే మెట్రోలో ఫ్యాషన్ షో అందరినీ అదరగొట్టేసింది. మెట్రో కోచ్‌లో చేసిన క్యాట్‌వాక్ కోసం ర్యాంప్, క్యాప్‌వాక్ చేస్తున్న యువత నుండి వృద్ధులను చూసి ప్రయాణికులు ఆశ్చర్యపోయారు.

# 12 ఏళ్లు కష్టపడి మట్టితో సొంత ఇంటిని నిర్మించిన వ్యక్తి

## - భూమి కింద రెండు అంతస్థుల భవనం -



**ఉత్తర్‌ప్రదేశ్ :** సొంత ఇంటిని నిర్మించుకోవాలని ఆ కలను నేరవేర్చుకోవాలని ఎంతో మంది కలలు కంటారు. ఒక్కడే ఆ ఇంటిని నిర్మించుకుంటే చెప్పలేని ఆనందం. ఎంతో కష్టపడి తమకు ఇష్టమైన విధంగా అందమైన ఇంటిని నిర్మించుకుంటారు. రాత్రనక, పగలనక కష్టపడి డబ్బులు సంపాదించుకుని ఇష్టమైన ఇంటి కోసం ఎంతైనా ఖర్చు పెట్టి అందంగా రూపొందించుకుంటారు. అయితే ఓ వ్యక్తి మాత్రం తన డ్రీమ్ హౌస్‌ను కట్టుకునేందుకు 12 ఏళ్లు కష్టపడ్డాడు. అది కూడా ఎవరి సాయం లేకుండా ఒక్కడే నిర్మించుకున్నాడు. భూమిపైన కాకుండా భూమి లోపల 11 రూమ్‌లతో రెండు అంతస్థుల ఇళ్లు కట్టుకున్నాడు. ఎన్ని కష్టాలు ఎదురైనా తన కలల ఇంటిని ఎట్టకేలకు పూర్తి చేశాడు. ఇది ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో జరిగింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హర్దోయికి చెందిన ఇర్ఫాన్ అలియాస్ పప్పుబాబా అందరిలా కాకుండా డిఫరెంట్‌గా ఇల్లు నిర్మించుకున్నాడు. 12 ఏళ్లు కష్టపడి భూగర్భంలో రెండు అంతస్థుల ఇల్లు కట్టుకున్నాడు. పై నుంచి చూస్తే బంకర్‌లా కనిపించే ఆ ఇంటిని మట్టితో నిర్మించడం మరో విశేషం. ఆ మట్టిని కూడా ఇర్ఫాన్ తన సొంత పొలంలో నుంచి తీసుకువచ్చి కట్టుకోవడం గమనార్హం. భూమి లోపల విశాలంగా తన రెండు అంతస్థుల ఇంటిని నిర్మించాడు. ఎవరి సాయం లేకుండా ఒంటరిగానే 12 ఏళ్లు కష్టపడి ఆ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసి ఇర్ఫాన్ ఔరా అనిపించుకున్నాడు. 2010 లో ఇర్ఫాన్ తండ్రి చనిపోవడంతో అతనికి కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఢిల్లీలో పనిచేసే ఇర్ఫాన్.. అప్పుడే ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన స్వగ్రామం అయిన హర్దోయికి వచ్చి స్థానిక ఎన్నికల్లో పోటీ చేశాడు. అయితే ఆ ఎన్నికల్లో భారీగా ఖర్చు పెట్టి ప్రచారం చేసినా.. ఓటమి పాలయ్యాడు. దీంతో తండ్రిని కోల్పోవడం, ఎన్నికల్లో ఓడిపోవడంతో ఇర్ఫాన్.. కొన్ని రోజులు నిరాశలో కూరుకుపోయాడు. అదే బాధతో మళ్లీ గ్రామం విడిచి వేరే రాష్ట్రానికి వలస వెళ్లాడు. అయితే తన డ్రీమ్ హౌస్‌ను కట్టుకోవాలని భావించి మళ్లీ హర్దోయి గ్రామంలో అడుగు పెట్టాడు. 2011లో తన కలల ఇంటిని నిర్మించడం మొదలు పెట్టాడు. ఖుర్పా అనే చిన్న పార లాంటి వస్తువుతో ఇర్ఫాన్.. పూర్వ కాలంలో ఉండే విధంగా అండాకారంలో ఇంటి గోడలను చెక్కడం ప్రారంభించాడు. ఎవరు కూలీలు, మేస్త్రీలను పెట్టుకోకుండా ఒంటరిగానే ఇంటి నిర్మాణానికి సిద్ధమయ్యాడు. ఇంటిని నిర్మిస్తున్నన్ని రోజులు.. కేవలం తినడం, పడుకోవడానికి మాత్రమే తన ఇంటికి వెళ్లేవాడు. తన కుటుంబసభ్యులతో కూడా ఎక్కువ సమయం గడిపేవాడు కాదు. మొత్తానికి 12 ఏళ్లు కష్టపడి ఇటీవల తన సొంత కలల ఇంటిని పూర్తి చేసుకున్నాడు. అందులో 11 గదులతో రెండు అంతస్థుల భవనాన్ని నిర్మించాడు. కిచెన్, బెడ్‌రూమ్, బాత్‌రూమ్, పూజ గది, డ్రాయింగ్ రూమ్ సహా అన్ని సదుపాయాలు ఉండేలా ఇంటిని కట్టుకున్నాడు. ఇర్ఫాన్ కట్టిన ఇంటిని చూసి స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామస్థులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వారందరూ ఇర్ఫాన్ నిర్మించిన డ్రీమ్ హౌస్‌ను చూసేందుకు ఎగబడుతున్నారు.

# ఇక భారత్‌లోనే జీఈ విమాన ఇంజిన్ల తయారీ

## అమెరికా కాంగ్రెస్ ఆమోదం - దేశీయ ఫైటర్‌జెట్‌ల తయారీలో భారీ ముందడుగు



వాషింగ్టన్: యుద్ధవిమానాల తయారీ రంగంలో భారత్ మరో కీలక ముందడుగు వేసింది. జనరల్ ఎలక్ట్రిక్ (జీఈ) సంస్థ... హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్)తో కలిసి భారత్‌లోనే ఎఫ్ 414 ఫైటర్ జెట్ ఇంజిన్లను తయారు చేయాలన్న ప్రతిపాదనకు అమెరికా కాంగ్రెస్ ఆమోదముద్ర వేసింది. ఈ ఇంజిన్లను భారత వాయుసేన కోసం వినియోగించనున్నారు. ఈ ఏడాది జూన్‌లో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. తాజాగా ఒప్పందానికి అమెరికా కాంగ్రెస్ కూడా ఆమోదముద్ర వేసింది. దీంతో అమెరికాకు చెందిన అత్యున్నత శ్రేణి జెట్ ఇంజిన్లను భారత్‌లోనే తయారు చేయడానికి మార్గం సుగమమైంది. ఈ ఒప్పందం కింద దాదాపు 80శాతం టెక్నాలజీని జీఈ భారత్‌కు బదలాయిస్తుంది. దీంతో భారత వాయుసేన ఉపయోగించే తేజస్ ఎంకే 2కు అవసరమైన ఇంజిన్ల తయారీ సులువవుతుంది. ఈ భాగస్వామ్యం ఓ పెనుమార్పునకు నాంది పలుకుతుందని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సీటీ అనంత కృష్ణన్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో దేశీయంగానే తయారు చేసిన విమాన ఇంజిన్లను మన జెట్లకు అందించేందుకు ఇది పునాది వేస్తుందని వివరించారు. ఈ కొత్త ఒప్పందం ప్రకారం 99 ఇంజిన్లను జీఈ-హెచ్‌ఏఎల్ సంయుక్తంగా నిర్మించాల్సి ఉంటుంది. టెక్నాలజీ బదిలీ కారణంగా వీటిని అతి తక్కువ ధరలోనే నిర్మించడం సాధ్యమవుతుంది. ఎఫ్414 ఇంజిన్‌ను ఇప్పటి వరకు ప్రపంచంలోని పలు అత్యుత్తమ ఫైటర్‌జెట్లు వినియోగించాయి.

### చైనాకు ఇబ్బందులే...

చైనా టెక్నాలజీలో ఎంత ముందున్నా... ఇప్పటి వరకు సొంతంగా ఫైటర్ జెట్ ఇంజిన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయలేదు. జే 20 ఫైటర్ జెట్ల కోసం ఆ దేశం సొంతంగా షెన్యాంగ్ డబ్ల్యూ-10 ఇంజిన్లను అభివృద్ధి చేసినా... అవి పశ్చిమదేశాల ఇంజిన్లతో పోటీ పడే స్థాయిలో లేవు. రష్యాకు చెందిన ఏఎల్-31 శ్రేణి ఇంజిన్ల టెక్నాలజీ కాపీతో వాటిని తయారు చేసింది. ప్రస్తుతం ఈ ఇంజిన్లను సు-30 విమానాల్లో వాడుతున్నారు. షెన్యాంగ్ డబ్ల్యూ-10 సామర్థ్యం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో డబ్ల్యూ-15 రకంపై చైనా దృష్టిపెట్టింది. వీటి పనితీరు అద్భుతంగా ఉందని బీజింగ్ చెబుతున్నా... ఎక్కడా నిరూపితం కాలేదు. ఇక భారత్‌లో ఎఫ్414 ఇంజిన్ల తయారీ మొదలైతే... చైనాకు ఇబ్బందికరమైన పరిస్థితి తలెత్తుతుంది. ఈ ఇంజిన్లను ఇప్పటికే ఏవియేషన్ సూపర్ పవర్ అయిన అమెరికా తన నౌకాదళంలోని ఎఫ్-18 సూపర్ హార్నెట్స్ ఈఏ-10జీ గ్రౌలర్, ఐరోపాకు చెందిన సాబ్ కంపెనీ తయారీ గ్రిపిన్ ఫైటర్ జట్లకు వినియోగిస్తోంది. వీటినే మన తేజస్‌లో కూడా వాడనున్నారు.

### భారత్‌కు కొరకరాని కొయ్యగా ఇంజిన్...

ఇప్పటి వరకు భారత్ గత కొన్ని దశాబ్దాలుగా వైమానిక రంగంలో చెప్పుకోదగ్గ పురోగతి సాధించింది. విమానాలు, హెలికాప్టర్ల డిజైనింగ్‌లో ముందడుగు వేసింది. దీంతోపాటు రాడార్లు, ఏవియానిక్స్, ఆయుధాలను తయారు చేసింది. కానీ, ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీలో మాత్రం ఏమాత్రం ముందడుగు వేయలేదు. ప్రపంచ వ్యాప్తంగా జీఈ, ప్రాట్ అండ్ విట్నీ రోల్స్ రాయిస్, శాఫ్రన్ కంపెనీలు అత్యంత నాణ్యమైన ఇంజిన్లను తయారు చేయగలవు. రష్యా సంస్థలు ఇంజిన్లు తయారు చేసినా... పశ్చిమదేశాల ఇంజిన్లతో పోలిస్తే వాటి జీవితకాలం, సామర్థ్యం, నాణ్యత ఇతర అంశాలు అంతగొప్పగా ఉండవు. మాస్కో ఇంజిన్ల కంటే జీఈ ఇంజిన్ల జీవిత కాలం చాలా ఎక్కువ. అంతేకాదు... అమెరికా తన వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలతో కలిసి మాత్రమే సంయుక్తంగా ఇంజిన్లను తయారు చేస్తోంది. జపాన్, జర్మనీతో కలిసి ఇంటర్నేషనల్ ఏరో ఇంజిన్స్ పేరిట, ఫ్రాన్స్‌తో కలిసి సీఎఫ్ఎం ఇంటర్నేషనల్ సంస్థగా ఏర్పడి ఉత్పత్తి చేస్తోంది. తాజాగా ఆ జాబితాలో భారత్ కూడా చేరింది.

## ఫోన్ నంబర్ అవసరం లేకుండానే

### ఎక్స్ (ట్విట్టర్)లో ఇక ఆడియో, వీడియో కాల్ సదుపాయం



వాషింగ్టన్: ఎక్స్ (ట్విట్టర్) బాస్ ఎలాన్‌మస్క్ ఏం చేసినా సంచలనమే. గతేడాది మైక్రో బ్లాగింగ్ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్న మస్క్... అప్పటి నుంచి సమూల మార్పులు చేస్తూ వస్తున్నారు. ట్విట్టర్ పేరును 'ఎక్స్' అని మార్చేశారు. అప్పటివరకూ ఉన్న పిట్ట లోగో స్థానంలో ఎక్స్ లోగోను చేర్చారు. ఇటీవలే సంస్థ ఆదాయం పెంచుకోవడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ ట్వీట్ డెక్ సర్వీసులు ఉచితం.. కానీ వాటిని పెయిడ్ సర్వీసులుగా మారుస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పుడు తాజాగా ఎక్స్ (ట్విట్టర్)లో ఆడియో, వీడియో కాల్ సదుపాయం కల్పించనున్నట్లు ప్రకటించారు. ఫోన్ నంబర్ అవసరం లేకుండానే కాల్స్‌ను కనెక్ట్ చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఆండ్రాయిడ్, ఐఓఎస్, డెస్క్‌టాప్ సహా వినియోగదారులందరికీ ఈ సదుపాయం ఉంటుందని తెలిపారు.

## ఇజ్రాయెల్ అథ్లెట్‌తో కరచాలనం చేసినందుకు ఇరాన్ అథ్లెట్‌పై నిషేధం



టెహ్రాన్: ప్రపంచ మాస్టర్స్ ఛాంపియన్ షిప్‌లో ఇజ్రాయెల్ అథ్లెట్‌తో మాట్లాడి, కరచాలనం చేసినందుకు తన అథ్లెట్ ముస్తఫా రాజైపై ఇరాన్ జీవితకాల నిషేధం విధించింది. పోలండ్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో ఇరాన్ వెయిట్‌లిఫ్టర్ ముస్తఫా రాజై (40) రజతం గెలుచుకున్నారు. అదే పోటీల్లో కాంస్య పతకం గెలిచిన ఇజ్రాయెల్ అథ్లెట్‌తో ముస్తఫా కరచాలనం చేశారు. దీంతో ఇరాన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ముస్తఫాపై నిషేధం విధించింది. తమ అథ్లెట్లు ఇజ్రాయెల్‌కు చెందిన అథ్లెట్లతో నేరుగా పోటీలో పాల్గొనరాదని ఇరాన్ గతంలో ఆదేశించింది. పతకాలు అందుకున్నప్పుడు ఇజ్రాయెల్ ప్రత్యర్థులతో కరచాలనం చేయవద్దని 2021లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అథ్లెట్లను ఆదేశించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ నిర్దేశించిన పరిమితులను ఆ అథ్లెట్ ఉల్లంఘించారని ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఇర్నా తెలిపింది. అయితే, ఈ నిబంధనను వ్యతిరేకించిన కొంతమంది ఇరాన్ క్రీడాకారులు దేశం విడిచి వెళ్లిపోయారు. వారిలో ప్రముఖ చెస్ ప్లేయర్ అలిరెజా ఫిరుజా కూడా ఉన్నారు.

## జీ20 సమ్మిట్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దూరం?



బీజింగ్: భారత్‌లో మరో పది రోజుల్లో జరగనున్న జీ20 సమ్మిట్‌కు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సహా పలు దేశాల అధ్యక్షులు ఈ సమ్మిట్‌కు స్వయంగా హాజరవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. అయితే, భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. జిన్‌పింగ్ స్థానంలో చైనా ప్రీమియర్ లీ కియాంగ్ రావొచ్చని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

సెప్టెంబర్ 9-10 తేదీల్లో ఢిల్లీలో జీ-20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. భారత్, చైనా మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగే అవకాశం ఉండొచ్చని అంతా భావించారు. కానీ ఇప్పుడు జిన్‌పింగ్ హాజరుకారని అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి.

### పుతిన్ కూడా..

మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ సైతం శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడం లేదు. అయితే ఈ సదస్సులో ఆయన వర్చువల్‌గా పాల్గొంటారని తెలుస్తోంది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. జీ20 సమ్మిట్‌కు పుతిన్ స్వయంగా హాజరయ్యే ప్రణాళికలు ఏమీ లేవని తెలిపారు.

## దక్షిణాఫ్రికాలో పెను విషాదం

### అగ్ని ప్రమాదంలో 73 మంది సజీవ దహనం
### మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

జోహన్నెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికాలో పెను విషాదం చోటు చేసుకుంది. జోహన్నెస్‌బర్గ్ నగరంలో ఉన్న ఒక ఐదు అంతస్తుల భవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అత్యంత ఘోరమైన ఘటనలో 73 మంది ఆ మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. మరో 50 మందికి పైగా ఈ ఘటనలో గాయపడినట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు పూర్తయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అగ్ని ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన అగ్ని మాపక సిబ్బంది భారీగా ఫైర్ ఇంజిన్లతో సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. మంటలను అదుపు చేసే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

జొహన్నెస్‌బర్గ్ నగరంలోని ప్రముఖ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న ఓ ఐదు అంతస్థుల భవనంలో గురువారం తెల్లవారుజామున ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భవనం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో అందులో ఉన్న వారు అగ్నికి ఆహుతి అయ్యారు. మరికొంత మంది కాలిన గాయాలతో బయట పడ్డారు. ఈ ఘటనలో 72 మంది సజీవ దహనం అయినట్లు అధికారులు గుర్తించారు. మరో 50 మందికి పైగా ఈ ఘటనలో గాయపడినట్లు వెల్లడించారు. ప్రస్తుతానికి మంటలు అదుపులోకి వచ్చాయి. అయితే మంటలు తగ్గి భవనమంతా దట్టమైన పొగలు అలుముకొని సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని అధికారులు వెల్లడించారు.

అయితే ప్రమాద సమయంలో ఆ భవనంలో 200 మంది ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో చనిపోయిన వారిలో



ఇప్పటి వరకు 72 మృతదేహాలను గుర్తించినట్లు ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ అధికారులు తెలిపారు. గాయపడినవారిని దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. అయితే ఫైర్ యాక్సిడెంట్ ఎలా జరిగిందన్న దానిపై ఇప్పటివరకు ఎలాంటి కారణాలు తెలియరాలేదు. తెల్లవారుజామున అందరూ గాఢ నిద్రపోతున్న సమయంలో ఈ భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు భావిస్తున్నారు.

బాధితులు అంతా ఎలాంటి లీజ్ అగ్రిమెంట్లు లేకుండానే ఆ భవనంలో నివాసం ఉంటున్నారని ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అధికారులు తెలిపారు. అందువల్ల భవనంలో చిక్కుకుపోయిన వారిని గుర్తించడం, వెతకడం కష్టంగా మారిందని వెల్లడించారు. భవనంలో 200 మంది నివాసం ఉంటున్నట్లు స్థానికులు చెప్పడంతో మృతుల సంఖ్య మరింత భారీగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ఆ ఐదు అంతస్థుల భవనం చాలా వరకు ధ్వంసమైనట్లు అధికారులు గుర్తించారు. దీంతో అందులో ఉన్న వారందరినీ ఖాళీ చేయించారు.

ఈ నగరంలోని చాలా భవనాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని క్రిమినల్ సిండికేట్లు ఆక్రమించుకుని ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు అద్దెకు ఇస్తుంటాయి. ఇప్పుడు అగ్ని ప్రమాదం జరిగిన భవనంలోనూ అలాంటి శరణార్థులే ఆశ్రయం పొందినట్లు అధికారులు తెలిపారు.

## అమెరికాను కుదిపేస్తున్న ఇడాలియా తుఫాన్, లక్షల ఇళ్లకు పవర్ కట్




ఫ్లోరిడాలోని తీర ప్రాంతాలను ముంచేసిన హరికేన్ ఇడాలియా కొంత బలహీనపడి పక్కనున్న జార్జియాలో, కరోలినా రాష్ట్రాల్లో ఇప్పుడు ప్రభావం చూపుతోంది. ఈ తుపాను ప్రభావానికి ఫ్లోరిడాలో మెజారిటీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఈదురు గాలులు, తీవ్రమైన వర్షాలు, భారీ అలలతో తీర ప్రాంతం అతలాకుతలమైంది. ఈ ప్రాంతంలో ఒక్క రోజులోనే 25 సెంమీల వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా వాయువ్య ఫ్లోరిడా ప్రాంతంలో ఈ స్థాయిలో వర్షపాతం నమోదు కావడం ఇదే ప్రథమమని అధికారులు తెలిపారు.